నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | సెప్టెంబర్ 12, 2023 | www.navatelangana.com

నూతన జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏ బి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ గ్రామీణ ఉపాధి హామీ పథ కంలో 20 లక్షలు మంజూరు చేయించగా నిర్మాణ పను లకు సోమవారం ఎంపీపీ కమలాపంతులు, జిల్లా పరిషత్ సభ్యులు మహమ్మద్ సర్వర్ సర్పంచ్ ప్రమీల గోపి ఎంపిటిసి సుహాసిని లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, రైతుబంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, సర్పంచులు కొల్లూరు వెంకటేశ్వర్లు, బానోత్ వెంకన్న నాయక్, ఇన్చార్జి చీమల బిక్షపతి, అయి నవోలు దేవస్థాన కమిటీ డైరెక్టర్ బండి సాయిలు, ఉప సర్పంచ్ శ్యామల వెంకట్రామిరెడ్డి, పిఆర్ఏఈ కవిత, ఏపీఓ సుశీల్ కుమార్,ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు కిషన్ నాయక్,గ్రామ పార్టీ అధ్య క్షుడు భూక్యా వీరన్న నాయక్, వార్డు సభ్యులు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన గ్రామాల సర్పంచులకు సన్మానం

నవతెలంగాణ-నల్లబెల్లి



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 సంవత్సరానికి సంబంధించి జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన గ్రామాల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, అశ్విని తానాజీ వంకడే సోమవారం కలెక్టరేట్లో అవార్డులను ప్రధానం చేసి సన్మానించారు. రాష్ట్రస్థాయికి పంపిన గ్రామాలలోని జనాభా ప్రాతిపదికన 2000 లోపు జనాభా కలిగిన కేటగిరీలో మండలంలోని కన్నరావుపేట గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామ సర్పంచికి, పంచాయితీ కార్యదర్శులకు అవార్డును ప్రధానం చేసి సన్మానించారు, 2500 జనాభా కలిగిన కేటగిరీలో రుద్రగూడెం, రాంపూర్ గ్రామాలను ఎంపిక చేసి సర్పంచులను, పంచాయితీ కార్యదర్శులను అవార్డును ప్రధానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కల్పన, డిఎల్పిఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ ప్రకాష్, జనార్ధన్, ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షులుగా బత్తిని సుదర్శన్ గౌడ్

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్టుల అసోసియేషన్ కేంద్ర కమిటీ కార్యవర్గ సమావేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్ అధ్యక్షతన ప్రభుత్వ ఫీవర్ ఆస్పత్రిలో సోమవారం జరిగింది. గత అడ్ హాక్ కమిటీ కాల పరిమితి ముగిసినందున నూతన రాష్ట్ర కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గా బత్తిని సుదర్శన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కందకట్ల శరత్ బాబు, అసోసియేట్ అధ్యక్షులు జె. అశోక్, జనరల్ సెక్రటరీ గా జె. సురేష్ కళ్యాణ్, కోశాధికారి గా యాదయ్య, చీఫ్ అడ్వైసర్ గా అబ్దుల్లా ఖాన్,గౌరవ అధ్యక్షులు గా వేణుగోపాల్ రెడ్డి, అడ్వాజర్ గా మూతార్, ప్రత్యేక ఆహ్వానితులు గా శ్రీధర్ రెడ్డి,తో పాటు 33 మంది ని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్ని కైన రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూఫార్మసిస్టులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల మీద ఒక సమగ్ర నివేదిక తయారు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కి, కమిషనర్ దష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు.

వర్తక సంఘం దోపిడీపై సమగ్ర విచారణ చేపట్టాలి

రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ చందర్ రావు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ లో వర్తక సంఘం పేరుతో జరుగుతున్న దోపిడీపై సమగ్ర విచారణ చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం నాయకులు జేడీఎం మల్లేశంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా చందర్ రావు మాట్లాడుతూ వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ నుండి కమిషన్ ఏజెంట్లుగా లైసెన్సులు పొంది లక్ష్మీపురం కూరగాయల మార్కెట్లో వ్యాపార నిర్వహిస్తున్న కొందరు వ్యాపారులు ది వరంగల్ జిల్లా కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. దాని నిర్వాహకులు మరణించిన వ్యాపారులు, గూమస్తాలు, హమాలి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని, గణేష్ ఉత్సవాలు, ఇతర పండుగల కోసం ఆర్థిక అవసరం ఉన్నదని అందుకు ఒక్క రోజు మార్కెట్ కమిషన్ ఏజెంట్లు అందరూ విక్రయించే రైతుల పంటలను మరియు ఇతర ప్రాంతాల నుండి వ్యాపారులు ఎవరైనా ఇక్కడ దిగుమతి చేసే పంటలు ఒక్క వ్యాపారస్తునికే విక్రయించాలని తద్వారా సమకూరే కమిషన్ మొత్తం అతనికే చెందుతుందన్నారు. అందుకు ప్రతిఫలంగా సదరు వ్యక్తి వర్తక సంఘానికి కొంత మొత్తం చెల్లించాలని ఈ చెల్లించేది ఎవరు ఎక్కువ మొత్తం చెల్లిస్తారనేది రహస్య టెండర్ ద్వారా నిర్ణయిస్తారని అన్నారు. ఈటెండర్ దక్కించుకున్న వ్యాపారి ఒకరోజు జరిగే వ్యాపారం టెండర్ లో చెప్పిన మొత్తం వర్తక సంఘానికి చెల్లించాలన్నారు. ఈ విధంగా రైతులను, వినియోగదారులను మోసగిస్తున్న అట్టి వ్యాపారులపై, వారికి సహకరిస్తున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాషిపాక రమేష్, కోశాధికారి కూస సంపత్ కుమార్, జిల్లా నాయకుడు బల్బుకూరి నర్సయ్య పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-వరంగల్



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు మెమోరండాన్ని అందజేశారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబ మూర్తి మాట్లా డుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలనీ అన్నారు. వర్ధన్నపేటలో గుర్తింపు లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య స్కూల్ మూసివేయాలనీ, వరంగల్ నగరంలో కాశిబుగ్గ, కొత్తవాడ, నాగమయ్య గుడి దగ్గర ఉన్న శ్రీ చైతన్య స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు విరు ద్ధంగా నడుస్తుందని ,ఆటస్థలం, ఫైర్ సేఫ్టీ లేదనీ ,ఐఐటి పేర్లతో ,ఒకే సంవత్సరం మూడు సంవత్సరాలఫీజు వసూలు చేస్తున్నారన్నారు. . అదేకాక వర్ధన్నపేటలో ప్రభుత్వ గుర్తింపు లేకుండానే అరబిందో పాఠశాల లో శ్రీ చైతన్య స్కూల్ ను నడిపిస్తున్నారని కావున శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బేతి రాజేష్, బొక్క చిరంజీవి, వలి నరసింహారాజులు, దుడం రాజేష్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

దౌలత్‌నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని దౌలత్ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంక్షేమ పథకాలు గ్రామంలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్షేమ పథకాలైన్స్ గహలక్ష్మి పథకం,దళిత బంధు పథకం,బిసి బంధు పథకం,గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. గ్రామంలోని గహలక్ష్మి పథకం 15 మంది లబ్ధిదారులకు ముగ్గులు పోసి మరియు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బర్ల యాకయ్య, గ్రామ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు, జడ్పీ కో ఆప్షన్ మహమ్మద్ సర్వర్, మండల సీనియర్ నాయకులు చీమల బిక్షపతి, దోనికి కొమురయ్య, పిండి వెంకటేశ్వర్లు, గడ్డల రాజు,వార్డ్ మెంబర్లు అబ్రాపురి బ్రహ్మాచారి, మాలోతు ప్రత్యఅజ్మీరా మాలు, బర్ల ప్రవీన్, సీనియర్ నాయకులు బర్ల రాజశేఖర్, బర్ల హరీష్,గడ్డం ఉదయ్, మహమ్మద్ గఫర్, పోలోజు సత్తయ్య, గాదరి ఉపస్వామి, బలపాక ఉప్పలయ్య, మైనార్టీ సెల్ మొహమ్మద్ పాష, బొట్ల భాస్కర్, రాపాక రాజశేఖర్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిలు రైతుబంధు మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బండి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

భారత్ యువజన పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామంలో సోమవారం భారత్ యువజన పరపతి సంఘం సభ్యులు 25వ వార్షికోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షుడిగా భూక్యరాములు, అధ్యక్షునిగా బొల్లం రవి, ఉపాధ్యక్షునిగా పుల్లూరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మామిండ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా బోనాల రాజు, కోశాధికారిగా కుడికాల అశోక్, ముఖ్య సలహాదారులుగా అక్కినపెల్లి సతీష్ కుమార్, కుడికాల శ్రీధర్, ధర్నోజు దేవేందర్, కోల కుమారస్వామి, జూలపెల్లి సురేష్, ఆడిట్ కమిటీ సభ్యులుగా సూర్నేని సుధీర్ రావు, కుడికాల శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు బొల్లం రవి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఎర్రబెల్లి ట్రస్ట్‌తో మెరుగైన సేవలు: మంత్రి ఎర్రబెల్లి

యువత సన్మార్గంలో నడవాలి

వాహనదారులకు లైసెన్స్ కీలకం

నవతెలంగాణ-రాయపర్తి



ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి మెరుగైన సేవలు అందించడం ఆత్మ సంతృప్తిని కలిగిస్తుందని పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్విరామంగా నిర్వహిస్తున్న డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సోమవారం మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిచి తమ కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి వాహనదారునికి లైసెన్స్ అత్యంత అవసరం అన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే వారికి లైసెన్స్ లేకపోవడంతో ఎలాంటి ప్రమాద బీమా రావడం లేదని హితబోధ చేశారు. మంత్రి స్వయంగా ఎంతోమంది ప్రమాద గ్రాస్తులను ఆసుపత్రులకు తరలించి సేవలు అద్దరించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదం జరిగిన వారికి ప్రమాద బీమా ఇప్పిద్దామంటే డ్రైవింగ్ లైసెన్స్ లేక ఇబ్బంది పడ్డ రోజులు చాలా ఉన్నాయి అని తెలిపారు. వీటిని దష్టిలో పెట్టుకుని ఎంత ఖర్చు అయినప్పటికీ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారాలతో డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు, పార్టీ మండల కార్యదర్శి పూస మధు, సర్పంచులు గారె నర్సయ్య, కోదాటి దయాకర్ రావు, కర్ర సరిత రవీందర్ రెడ్డి, సుజాత నర్సింహా నాయక్, వనజ రాణి, ప్రోగ్రాం ఇంఛార్జీలు ఎండి అష్రాఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దేశానికి దిక్సూచి గా నిలిచింది: ఎమ్మెల్యే చల్లా



నవతెలంగాణ-గీసుగొండ

తెలంగాణ దేశానికి దిక్సూచి గా మారడానికి కారణం కేసీఆర్ పాలనే అని, కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కాంగ్రెస్ మాటలు నమ్మ వద్దని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను ఉద్దేశించి అన్నారు. వరంగల్ మహానగర పరిధిలోని 17 వ డివిజన్ వసంతాపురం , స్తంభంపల్లి గ్రామాల్లో రూ.3కోట్ల50లక్షలతో అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా 590 మంది రైతులకు గాను రూ.79లక్షల 80 వేల విలువచేసే పంట నష్టం చెక్కులను ఎమ్మెల్యే చల్లా పంపిణీ చేశారు. అనంతరం మాటాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో నిత్యం రైతుల ఆత్మహత్యలు జరిగేవి అని, కాని తెలంగాణ ఏర్పడ్డ అప్పటినుండి ఆత్మహత్యలే లేవని ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు ఆశ్చర్యపోతున్నరని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో కొన్ని లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీలేదని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్ గద్దె బాబు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బెజ్జంకి బాబు రావు, అధికారులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను శీఘ్రగతిన పరిష్కరించాలి

బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

నవతెలంగాణ-వరంగల్



ప్రజా ఫిర్యాదులను శీఘ్రగతిన పరిష్కరించాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా పేర్కొన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార నిమిత్తం వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 15,హెల్త్, సానిటేష న్09,ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)11,టౌన్ ప్లానింగ్31, మొత్తం 66 స్వీకరించారు.అనంతరం కమిషనర్ అధికారులతో పెండింగ్ ఫైళ్ల పరిష్కరణ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకొంటున్న చర్యలు, ప్రతిరోజు తాగునీటి సరఫరా , లీకేజీలు అరికట్టడం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పలు పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఎస్.ఈ.లు కష్టారావు, ప్రవీణ్ చంద్ర, సి.ఎం.హెచ్.ఓ. డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజీస్ట్ మాధవ రెడ్డి, డి.ఎఫ్. ఓ.శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కష్ణ రెడ్డి,హెచ్ఓరమేష్, టీ పీ ఆర్ఓ రాజేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు: మేయర్



నవతెలంగాణ-వరంగల్

గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా గణేష్ తో కలిసి నిమజ్జన ఏర్పాట్లపై అధికా రులతో సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుట కు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహా నగర వ్యాప్తంగా పలు ప్రదేశా లలో గణేష్ నిమజ్జనం చేసే నేపథ్యంలో ఏర్పాట్లు చేయాలన్నారు.జీ డబ్ల్యూఎంసి పరిధిలో 10 ప్రదే శాలలో, హనుమకొండ జిల్లా పరిధిలోని 14 ప్రదేశా లలో గణేష్ నిమజ్జనం జరగనున్న దష్ట్యా భక్తు లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా క్రేన్ల ఏర్పా టు, లైటింగ్, మంచినీటి , పారిశుధ్యం, బారికేడింగ్, తదితర ఏర్పాట్లు చేయాలన్నారు.వరంగల్ జిల్లా లోని జీడబ్ల్యూ ఎంసీ పరిధిలో గల చిన్న వడ్డేపల్లి చెరువు, కోటి చెర్వు, ఉరుసు చెరువు, బెస్తాం చెరు వు, గుండు చెరువు కట్టమల్లన్న చెరువు, అగర్తల చెరువు సింగారం చెరువు, మామునూర్ చెరువు. తిమ్మాపూర్ చెరువులలో, హన్మకొండలోని బంధం చెరువు, పద్మాక్షి గుండం చెరువు, గోపాల్పూర్ చెరువు, భీమారం, వంగపహాడ్, ఎల్లపూర్, పెగడపల్లి, కడిపికొండ, రామ్పేట్, రాంపూర్, సోమిడి, హసన్పర్తి, మడికొండ, గుండ్ల సింగారం చెరువు లలో నిమజ్జన ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ సమా వేశంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈ లు కష్టారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్,, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజీస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కష్ణ రెడ్డి, హెచ్.ఓ.రమేష్, టి.పి.ఆర్.ఓ రాజేష్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అవార్డు కు ఎన్నికైన ఆదర్శ గ్రామాలు



నవతెలంగాణ-గీసుగొండ

స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు కు ఎన్నికైన మండలంలోని ఆదర్శ గ్రామాలు ఎలుకుర్తి , గంగదేవిపల్లి, మరియాపురం స్వచ్ఛ సర్వేక్షన్-2023 అవార్డులను పంచాయితీ రాజ్,గ్రామీణ అభి వృద్ధి శాఖ మంత్రి చేతుల మీదుగా అందుకున్నట్లు అయా గ్రామాల సర్పంచులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, పసునూరి దయాకర్, డి.పి.వో, ఎంపిడిఓ వీరేశం, ఎంపిపీ సౌజన్య, జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని అన్నారం షరీఫ్ గ్రామం లో రజక సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణానికి పర్వతగిరి సొసైటీ ఛైర్మెన్ మనోజ్ కుమార్ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు సోమవారం భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యశోద, గ్రామ పార్టీ అధ్యక్షులు బూర యాకూబ్, రాపోల్ యాకయ్య, యాకంబ్రం, రజక కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు ప్రసాద్‌కు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నెక్కొండ



జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డ్ అందుకున్న మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాల ఎస్జిటి ఉపాధ్యాయుడు టి.ప్రసాద్ ను సోమవారం పాఠ శాలలో జరిగిన కార్యక్రమంలో ఘనముగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ లావుడ్యా సరిత తిరుమల్, ప్రధానో పాధ్యాయుడు యుగంధర్ ను, ఉపాధ్యాయుడు దేవిలాల్, ప్రసాద్లను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిత తిరుమల్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సొంత ఖర్చులతో నాలుగు, ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులచే మోడల్ స్కూల్, గురుకులాల పోటీ పరీక్షలు రాయించి ఆ పాఠశాలల్లో ఇప్పటి వరకు ఐదు ఏళ్లలో 21 మంది విద్యార్థులకు అడ్మిషన్లు పొందేలా కషి చేశారన్నారు. తల్లి దండ్రులు కార్పొరేట్ పాఠశాలలలో కాకుండా అన్ని సౌకర్యాలు, 20 సంవత్సరాల భోధన అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్న ఇంగ్లీష్ మీడియం తో నడుస్తున్న పత్తిపాక ప్రాథ మిక పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి తమ వంతు కృషి చేయా లన్నారు. కార్యక్రమం లో వార్డు సభ్యులు బొల్లెబోయిన రమ సురేష్, అంగన్వాడీ టీచర్ మంగమ్మ, సిఆర్పీ దేవేందర్, ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్థులు రమేష్ పాల్గొన్నారు.

నెక్కొండ పోస్టాఫీస్ లో ఆధార్ కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ పోస్టల్ కార్యాలయంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు సబ్ పోస్టుమాస్టర్ తాసిఫ్ అహ్మద్ చెప్పారు. నెక్కొండ పట్టణ, పరిసరాల ప్రాంత ప్రజలకు నెక్కొండ ఉప తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ శిబిరం సద్వినియోగం చేసుకో వాలన్నారు. (నెక్కొండ తో పాటు పరిసరాల ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

యువ రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం నెక్కొండ తండా గ్రామానికి చెందిన బోడ అశోక్(32) పంట చేను వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై షేక్ జానీ పాషా తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... నెక్కొండ తండా కు చెందిన బోర్డు అశోక్ గత సంవత్సరం ఆక్సిడెంట్ కారణంగా రూ. 2 లక్షలు, ఇల్లు ఇతర పెట్టుబడుల కారణంగా సుమారు ఎనిమిది లక్షల పైగా అప్పుల పాలైనట్లు చెప్పారు. అప్పుల బాధతో మనస్థాపం చెంది ఎస్సారెస్పీ పక్కన సొంత చెలుకలో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యుల ఆసుపత్రికి తరలించగా మతి చెందినట్లు వైద్యులు చెప్పారన్నారు. మతుడి తండ్రి బోడ వాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మతదేహాన్ని పోస్టుమార్టం తరలించి విచారణ చేస్తున్నట్లు చేస్తున్నామన్నారు. మతుడికి భార్య నిరోష, కుమార్తె ఐసు, కుమారుడు నికిత్ ఉన్నారు. తండాలో అందరితో కలుపుగోలుగా ఉన్న అశోక్ మతి చెందడంతో తండాలో విషాదఛాయలు అలముకున్నాయి.

జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన: ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం



మండలంలోని బిక్కోజి నాయక్ తండాలో ఐటిడిఎ నిధులు రూ.20 లక్షలతో గ్రామ పంచాయితీ భవనానికి ఎంపీపీ కందగట్ల కళావతి, సర్పంచ్ విద్యారాణి, ఎంపీటీసీ పద్మ శ్రీనివాస్ తో కలసి సోమవారం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో రూ.20 లక్షల నిధులతో బిక్కోజి నాయక్ తండాలో గ్రామ పంచాయితీ భవనం ఏర్పాటు చేసుకుంటున్నామని, అంతే కాకుండా ఇప్పటికే మండలంలో 13 నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకుంటున్నామని, అభివద్ధి ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని,రానున్న రోజులలో ముఖ్యమంత్రి కెసిఆర్,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కిషన్, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు హనుము, ఏఈ పుల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు వంశీ, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా శ్రీకాంత్



నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన జక్కి శ్రీకాంత్ ను నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరదరాజేశ్వర్‌రావులుసోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా సోమవారం హనుమకొండలోని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు (ఎర్రబెల్లి స్వర్ణ ఆర్డర్ కాపీని జక్కి శ్రీకాంత్ అందజేశారు. ఈ సందర్భంగా జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడిగా కాకతీయ యూనివర్సిటీ వేదికగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేశానని సామాజిక సేవలో భాగంగా జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకొని కాంగ్రెస్ పార్టీలో చేరిన నాకు పార్టీ అధిష్టానం గొప్ప బాధ్యతను ఇచ్చిన సందర్భంగా సంతోషిస్తూ నా నియామకానికి సహకరించిన వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం పనిచేస్తానని గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం కషి చేస్తూ పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నియోజకవర్గ నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల అరెస్ట్ ను ఖండిస్తున్నాం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి

నవతెలంగాణ-వరంగల్



అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిం చాలని వరంగల్ జిల్లా సీఐటీయూ, ఏఐటీసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 న రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై సమ్మె చేస్తున్న తరుణంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో అంగన్వాడి ఉద్యోగులను ముందస్తు గా సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని, ఈ అరెస్టును సీఐటీయూ జిల్లా కార్యదర్శి తీవ్రంగా ఖండిస్తూ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కోసం కలెక్టర్లకు పై అధికారులకు పోలీస్ స్టేషన్లో సమ్మెకు వెళ్తున్నా మని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు వారు పెట్టినటువంటి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనియె డల సిఐటియూ వారికి మద్దతుగా దశలవారీగా ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు అరెస్ట్ అయిన వారిలో రుక్మిణి, లక్ష్మీ, లలిత, భవాని, రేణుక కవిత అరుణ సరోజన రాజేశ్వరి వజ్రమ్మ ఉప్పలమ్మ, భాగ్యలక్ష్మి, తదితరులు అరెస్ట్ అయిన వారిలో పర్వతగిరి మండల పోలీస్ స్టేషన్లో ఉన్నారని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
మంగళవారం || సెప్టెంబర్ 12, 2023 || www.navatelangana.com

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-సుబేదారి

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో స్వీకరిస్తున్న ధరకాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంభందిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని వలు ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, డీ ఆర్ డి ఏ పీ డి ఆకవరం శ్రీనివాస్ ఇట్టి దరఖాస్తులను స్వీకరించి, వివిధ శాఖల జిల్లా అధికారులను వీటి పై వెంటనే స్పందించి, తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

గంటూర్‌పల్లికి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డు-2023



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని గంటూర్‌పల్లికి జిల్లా స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డు-2023 అవార్డు లభించింది. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పెద్ది తిరుపతమ్మ మల్లారెడ్డికి మంత్రి దయాకర్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డు రావడానికి సహకరించిన గ్రామ ప్రజలకు, ఉపసర్పంచ్, వార్డు మెంబర్‌లకు, అధికారులకు, సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డ ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎంపీ పసునూరి దయాకర్, డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీ చైర్మెన్ సుధీర్, జడ్పీటీసీ రేణు కుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, ఎండీఓ రామక్రిష్ణ, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, ఏపీఓ విజయలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి తదితరులున్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఆత్మకూర్ మేజర్ గ్రామపంచాయతీ

సర్పంచ్ పర్వతగిరి రాజు ను అభినందించిన మంత్రి ఎర్రబెల్లి

జిల్లాకే ఆదర్శంగా నిలిచిన ఆత్మకూర్



నవతెలంగాణ-ఆత్మకూర్

శక్తి వంచన లేకుండా రాష్ట్రానికి ఆదర్శంగా అభివృద్ధి చేయాలనే దఢ సంకల్పంతో ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పర్వతగిరి రాజు చేసిన అభివద్దే జిల్లా ఉత్తమ అవార్డును వరించింది. సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 అవార్డుల కార్యక్రమంలో ఆత్మకూర్ మేజర్ గ్రామపంచాయతీ జిల్లా ఉత్తమ అవార్డును సర్పంచు పర్వతగిరి రాజు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ పసునూరి దయాకర్,జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందించి శాల్వాతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందించి సర్పంచ్ పర్వతగిరి రాజు పై ప్రశంసల జల్లును కురిపించారు. అసలు ఇప్పటివరకు మేజర్ గ్రామపంచాయతీ ఉత్తమ అవార్డు అందుకోవడం ఇదే తొలిసారని నీకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని మరింత అభివద్ధి చేయాలని ప్రోత్సహించారు. నీలాంటి యువకులతోనే గ్రామాలు అభివద్ధి పథంలో నడుస్తాయని ఉన్నతాధికారులు సర్పంచ్ రాజును ప్రశంసించారు.అలాగే పంచాయతీ కార్యదర్శి మేడ యాదగిరిని అధికారులు అభినందించారు. ఈ అవార్డుల కార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్,డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్రావు,డిఆర్డిఓ శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ చేతన్ రెడ్డి,ఏపీవో రాజిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత అందుబాటులో పంచాయతీ రాజ్ శాఖ

ఆత్మకూరులో సబ్ ఇంజనీర్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూర్

ప్రజలకు మరింత అందుబాటులో ఉండేందుకు ఆత్మకూర్ మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ సబ్ ఇంజనీర్ కార్యాలయం ఏర్పాటు చేశామని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి శంకరయ్య అన్నారు. సోమవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా సబ్ డివిజన్ ఇంజనీర్ కార్యాలయాన్ని డిఈఈ లు,ఏఈ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ అవసరాల కోసం సబ్ ఇంజనీర్ కార్యాలయం కు ఎప్పుడైనా రావచ్చుని అందుబాటులో ఇంజనీరింగ్ అధికారులు ఉంటారన్నారు. ఈఅవకాశాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సద్వినియం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఈ లు దయాకర చారి,అజయ్ కుమార్,ఇజిగిరి,బాబురావు,డిఈ.లింగారెడ్డి,ఎంపీపీ మార్క సుమలత,దామెర ఎంపీపీ శంకర్,ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఏ.ఈ లతా, హసన్ పర్తి ఏఈ శ్రీనివాస్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మల్లికార్జున స్వామి కి వెండి ఖడ్గం బహుకరణ



నవతెలంగాణ-ఐనవోలు

ప్రముఖ శైవ క్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు గల శివలింగమునకు ముఖ కవచం,శేషపాణి, కంఠాభరణం, శ్రీ స్వామి వారికి వెండి ఖడ్గమునకు తొడుగు, కోర మీసం,హస్త కవచములు-2, బండారి గిన్నె మొత్తం 5కిలోల 516 గ్రాముల 500 మిల్లి గ్రాములు సుమారు 4 లక్షల విలువైన వెండి వస్తువులు సోమవారం స్వామి వారికి దాతలు కసిరెడ్డి ఇందిరా నారాయణ రెడ్డి కూతురు అల్లుడు మౌళిక రెడ్డి విష్ణు వర్దన్ రెడ్డి బహూకరించినరని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, పాతర్లపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి చెల్లించాలని డివైఎఫ్ఐ వినతి



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టర్ కార్యాలయం జరిగిన గ్రీవెన్స్ సెల్ జాయింట్ కలెక్టర్ మహేందర్ జీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దోగ్గెల తిరుపతి మాట్లాడారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ యువతకు ప్రతినెలా 3016 రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తామని, హామీ ఇచ్చిందని దాన్ని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, రెండోసారి అధికారంలోకి వచ్చాక కూడా నిరుద్యోగ యువతను ఎందుకు పట్టించుకోవడంలేదని తిరుపతి ప్రశ్నించారు. నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో యువత తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు హనుమకొండ నక్కల గుట్టలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా స్పెషల్ బ్రాంచ్ ల పేరుతో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మహేందర్ జీ కి డివైఎఫ్ఐ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేష్, ఓర్సు చిరంజీవి పాల్గొన్నారు.

ఎనిమిదేండ్లుగా 'సాగు'తున్న కాళోజీ కళాక్షేత్రం పనులు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాళోజీ కళాక్షేత్రం రాష్ట్ర ప్రభుత్వం కలల ప్రాజెక్టు. 2014లో సీఎం కేసీఆర్ నాడు ఈ కళాక్షేత్ర నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రవీంద్ర భారతిని తల దన్నేలా ఈ కళా క్షేత్రాన్ని నిర్మించనున్నట్లు ప్రకటించారు. రూ.30 కోట్ల అంచనా వ్యయంతో వెయ్యి మంది కూర్చునేలా ఆడిటోరియం నిర్మిస్తున్నట్లు సైతం చెప్పారు. తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ పనులను సత్వరమే పూర్తి చేస్తారని చెప్పారు. కాని 8 ఏండ్లయినా ఈ కళాక్షేత్రం పూర్తి కాకపోవడం గమనార్హం. ఈనెల 9వ తేదీన కాళోజీ జన్మదినం సందర్భంగా కళాక్షేత్రాన్ని ప్రారంభించాలని ప్రయత్నించినా పనులు పూర్తి కాకపోవడంతో భారీ వర్షాల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో 'నవతెలంగాణ' సందర్శించగా, పూర్తిస్థాయిలో పనులు పూర్తి కావ డానికి నెలల సమయం పట్టే అవకాశమున్నట్లు కనిపించింది.

ప్రజాకవి కాళోజీ కళాక్షేత్రం సీఎం కేసీఆర్ కలల ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినా సకాలంలో నిధులను విడుదల చేయలేకపోయారు. ఫలితంగా తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిఎస్‌టిడిసి) నిధుల లేమితో పనులు చేయలేకపోయింది. ఇదే క్రమంలో కరోనా మహమ్మారి విజృం భించడంతో కూలీలు వెళ్లిపోవడంతో పనుల్లో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. ఒకవైపు నిధుల కొరత, మరోవైపు కరోనాతో పనులు స్తంభించిపోయాయి. ఈ దశలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) నుండి రూ.20 కోట్ల నిధులను కళాక్షేత్రానికి మళ్లించారు. ఈ నిధులు విడుదల చేయడంతో టిఎస్ టిడిసి 50 శాతం పనులను పూర్తి చేయగలిగింది. మళ్లీ నిధుల కొరత పనులకు ఆటంకంగా మారింది. దీంతో పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. ప్రతిపక్షాల విమర్శల దాడి పెరగడంతో కళాక్షేత్రం పనులను 'కుడా'కు అప్పగించారు. నాటి నుండి పనుల్లో వేగం పెరిగినా, సకాలంలో ప్రాజెక్టును పూర్తి చేయడం కష్టసాధ్యంగా మారింది. సమీపంలోనే శాసనసభ ఎన్నికలు వస్తుండడంతో ప్రతిపక్షాలకు కళాక్షేత్రం అసంపూర్తి నిర్మాణం ఆయుధంగా మారొద్దని రాష్ట్ర ప్రభు త్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 9వ తేదీన కాళోజీ జయ ంతి నాటికే పెద్ద ఎత్తున ఈ కళాక్షేత్రాన్ని ప్రారంభించాలని భావించినా, పనులు సర్కార్ అనుకున్న తీరులో జరగలేదు. దీంతో చేసేది లేక అనివార్యంగా ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు.

రూ.75 కోట్లకు పెరిగిన అంచనా వ్యయం

హన్మకొండలో కాళోజీ కళాక్షేత్రాన్ని రూ.30 కోట్లతో నిర్మించాలని తొలుత భావించారు. పనుల్లో తీవ్ర జాప్యం జరగడంతో ఈ అంచనా వ్యయం రూ.50 కోట్లకు పెరిగింది. కరోనా నేపథ్యంలో పనుల్లో తీవ్ర ప్రతిష్టంభన నెలకొని ఆల స్యమైంది. దీంతో తాజాగా కళాక్షేత్రం అంచనా వ్యయం రూ.75 కోట్లకు పెరిగింది. తొలి దశతో పోల్చితే కళాక్షేత్రం అంచనా వ్యయం రూ.45 కోట్లు అదనంగా పెరగడం గమనార్హం.

పూర్తయ్యేదెన్నడో..?

కాళోజీ కళాక్షేత్రం 4 అంతస్తుల్లో నిర్మిస్తున్నారు. 1,150 మంది కూర్చునేలా ఆడిటోరియం, మరో మినీ హాలు, మ్యారేజ్ హాలు, ఆర్ట్ గ్యాలరీ, లైబ్రరీ, లెక్చర్ హాలు, కిచెన్, ఫౌండేషన్ కార్యాలయం తదితర సౌకర్యాలను ఇందులో నిర్మి స్తున్నారు. హఫీజ్ అనే ప్రముఖ ఆర్కిటెక్ట్ డిజైనింగ్‌తో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ వసతులన్నీ పూర్తి కావాలంటే యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నా పనులు పూర్తి కావడానికి మరికొద్ది నెలలు పట్టే అవకాశముందని అధికారులు చెబు తున్నారు. ఆడిటోరియం ముందు భాగంలో టైల్స్ నిర్మాణం ప్రస్తుతం జరుగుతుంది. ఆడిటోరియంలో ఇప్పటికీ టైల్స్ వేయలేదు. ఈ పనులు పూర్త యితేనే సానిటేషన్, ప్లంబర్, విద్యుద్దీకరణ, పెయింటింగ్ పనులు పూర్తి చేయాల్సి వుంది. ప్రస్తుతం టైల్స్ పనులు కొనసాగుతున్నాయి. ఆడిటోరియంలో ఏర్పాటు చేయాల్సిన విద్యుద్దీకరణ, ఏసీ పనులతోపాటు సౌండ్ సిస్టమ్ పనులకు ఎక్కువ సమయం పట్టే అవకాశముంది. మెయిన్ ఆడిటోరియం పనులు కూడా నేటికీ పూర్తి కాకపోవడం గమనార్హం. ఇవే కాకుండా మినీ హాలు, మ్యారేజ్ హాలు, లెక్చర్ హాలు ఇతర గదుల్లోనూ పనులు పూర్తి చేయాల్సి వుంది. ఇవన్నీ పరిశీలిస్తే కొన్ని నెలల సమయం ఈ నిర్మాణం పూర్తి చేయడానికి పట్టే అవకాశముంది. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రభుత్వం ప్రారంభించాలని భావిస్తుంది. ఏ మేరకు సాధ్యమవుతుందో మరీ. పనులను వీలైనంత మేరకు త్వరితగతిన పూర్తి చేయడానికి ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, 'కుడా' అధికారులు, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక గొప్ప వరం: చీఫ్ విప్



నవతెలంగాణ-హనుమకొండ

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప వరమని నిరుపేదల ఆరోగ్యానికి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు .వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలువురు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా చితికలబడిన విషయం తెలుసుకుని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించి సోమవారం లబ్దిదారులకు చెక్కులను అందజేశారు...అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చెక్కుల పంపిణీ అనంతరం చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం... ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల ఆరోగ్యం పట్ల మరియు అభివధి పై ప్రత్యేక శ్రద్ధను చూపిస్తున్నారని అన్నారు.బీసీ బందు, మైనారిటీ బందు, దళిత బంధు, గహలక్ష్మి ఇలా అనేక అభివద్ధి పథకాలతో ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మందికి ఇప్పటికే ముఖ్యమంత్రి సహయనిధి నుండి సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయలను సీఎం సహయనిధి నుండి అందివ్వడం జరిగింది.. ఇకపై కూడా ఇంకా ఎక్కువ మొత్తంలో అందిస్తామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకుల ద్వారా మా దష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంతున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈరోజు 14 మందికి లబ్దిదారులకు పదహారు లక్షల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని చీఫ్ విప్ వివరించారు.ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఎత్తుగడగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు: సీపీఎం



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

ఎన్నికల ఎత్తుగడ గానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ఉన్నాయని సీపీఎం హన్మకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ అన్నారు. సోమవారం హన్మకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇవ్వాలని, 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని, గహలక్ష్మీ పథకం క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సీపీఎం హన్మకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవారెడ్డి పాల్గొని మాట్లాడుతూ హన్మకొండ మండల పరిధిలో చాలామంది నిరుపేదలు దారిద్ర్యరేఖకు దిగువ ఉండి, గుడిసెలు వేసుకొని, పక్కఇండ్ల నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 58 జీవో ప్రకారం లబ్దిదారులు రెండుసార్లు దరఖాస్తు చేసుకున్న అవి సర్వేల వరకు తప్ప పట్టాలు ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. గహలక్ష్మీ పథకానికి 3 లక్షలకు 30 రకాల ఇబ్బందులు ఉన్నాయన్నారు. దానితో అర్హత ఉన్న కూడా దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు 9 ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికి ప్రారంభించడంలో జాప్యం జరుగుతోందని, అసలు ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి లో ఉందన్నారు. కేంద్రం గత ఎన్నికల హామీలో 2022 వరకు అవాజ్ యోజన పథకం కి ఇల్లు లేని పేదలు ఎవరు ఉండరన్నారు. కానీ మోడీ ప్రభుత్వం ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ప్రజలను అయోమయానికి గురిచేస్తుంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సభలు, సమావేశంపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని మండిపడ్డారు. సీపీఎం ఎర్రజెండా పార్టీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పథకాల హామీ లు అన్ని క్షేత్రస్థాయి లో అమలు చేయాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద లబ్దిదారునికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని, గహలక్ష్మీ పథకం క్షేత్రస్థాయి లో అమలు చేసి కేంద్ర ప్రభుత్వం 10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలు ఇవ్వాలన్నారు. చెరువు శిఖం భూములను కన్వర్షన్ చేసి, పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, అలకుంట్ల మల్లయ్య, పల్లకొండ శ్రీకాంత్, సాంబరాజు శ్వేతా, పగిడే రాణి, పోట్లపెల్లి రాజు, రాజు, సంపత్, రవీందర్, కరుణాకర్, చామంతి తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ భూమయ్య సేవలు మరువలేనివి

కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

ఎంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పరికిరాల భూమయ్య చేసిన సేవలు మరువ లేనివని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. కామ్రేడ్ భూమయ్య గుండెపోటుతో నాగపూర్ లో మరణించగా, ఆదివారం రాత్రి ఆయన భౌతిక కాయాన్ని స్వగ్రామం మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి తీసుకువచ్చారు. సోమవారం కేంద్ర కమిటీ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, జిల్లా పట్టణ కార్యదర్శి చుంచు జగదీశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుంభం సుకన్య, తాండ్ర కళావతి, కనకం సంధ్య, వంగర రాగసుధ, నీల రవీందర్, మంద రవి, దామెర నరసింహారెడ్డి, ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి, జిల్లా నాయకులు ఎండి ఉస్మాన్, కుసం బుచ్చయ్య, పెంట తిరుపతి, మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, దూదిపాల బుచ్చిరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, సిపిఎం నాయకులు చిలకల కొమురయ్య సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం డిజె సౌండ్స్, డప్పు చప్పుళ్ళు, కోలాట బందాలతో అంతిమయాత్ర నిర్వహించగా వేలాది మంది కార్మికులు పాల్గొని శోకసముద్రంలో మునిగిపోయారు.

16 వరకు దళిత బంధు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత అందజేస్తున్న దళిత బంధు పథకానికి ఈ నెల 16 వరకు దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత బంధు పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీలో తహసిల్దార్ కార్యాలయంలో తీవ్ర జాప్యం జరుగుతున్నందున, దళిత సంఘాల కోరిక మేరకు లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 16 వరకు అదనంగా అవకాశం కల్పిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ అవకాశాన్ని దళిత బంధు దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పనులలో నాణ్యత ప్రమాణాలు విస్మరిస్తే కఠిన చర్యలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులలో నాణ్యత ప్రమాణాలు విస్మరిస్తే కఠిన చర్యలు తప్పవని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ 56వ డివిజన్ పరిధి సుభాష్‌నగర్ కాలనీలో రూ.50 లక్షల నిధులతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్లు నులను ఆయన పరిశీలించారు. రోడ్డు పనుల నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీలేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సహకరించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ సిరంగి సునీల్‌కుమార్, ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ సుధాకర్, కాలనీవాసులు, పాల్గొన్నారు.

ఫెన్సింగ్ క్రీడను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కాజీపేట

సెప్టెంబర్ 16న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఫెన్సింగ్ క్రీడలు నిర్వహిస్తుండగా ప్రతి క్రీడా కారుడు సద్వినియోగం చేసు కోవాలని వరంగల్ జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వివి రెడ్డి అన్నారు. సోమవారం కాజీపేట నందు వాల్ పోస్ట్ ఆవిష్కరణ నిర్వహి ంచగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వివి రెడ్డి హాజరై వాల్పోస్టర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జిల్లా ఫెన్సింగ్ అధ్యక్షులు డాక్టర్ వి.వి. రెడ్డి, అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి, డైరెక్టర్ అనిత రెడ్డి,గొట్టిముక్కుల రాజా రెడ్డి, బుటపాటి విజయ్ కుమార్ లు మాట్లాడుతూ 16న కాజీపేట డీజిల్ కాలోని సెంట్ ఫ్రాన్సస్ అక్షర హై స్కూల్ లో జరగబోయే వయస్సు 14,17, బాల బాలికల జిల్లా స్థాయి ఫెన్సింగ్ క్రీడాల పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగిందని, ఫెన్సింగ్ క్రీడాను ప్రతి క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవల్లన్నారు. అనంతరం ఫెన్సింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దుబ్బ రాము మాట్లాడుతు జిల్లా స్థాయి ఫెన్సింగ్ క్రీడల్లో రణించిన క్రీడాకారులను 29,30, అక్టోబర్ 1న వరంగల్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

ఫార్మసిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ఫార్మసిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణలో పనిచేస్తున్న ప్రభుత్వ ఫార్మసిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్టుల అసోసియేషన్ కేంద్ర కమిటీ కార్యవర్గ సమావేశం హైదరాబాద్ ప్రభుత్వ ఫీవర్ ఆసుపత్రిలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగామ అశోక్ అధ్యక్షతన జరిగింది. గత అడ్ హాక్ కమిటీ కాల పరిమితి ముగియడంతో నూతన రాష్ట్ర కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా బత్తిని సుదర్శన్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కందకట్ల శరత్‌బాబు, అసోసియేట్ అధ్యక్షుడిగా జె.అశోక్, జనరల్ సెక్రటరీగా జె.సురేష్ కళ్యాణ్, కోశాధికారిగా యాదయ్య, చీఫ్ అడ్వైసర్‌గా అబ్దుల్లాఖాన్, గౌరవ అధ్యక్షుడిగా వేణుగోపాల్ రెడ్డి, అడ్వాజర్‌గా మూతార్, ప్రత్యేక ఆహ్వానీతులుగా శ్రీధర్‌రెడ్డితో పాటు 33 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్ని కైన రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్‌గౌడ్, కందకట్ల శరత్‌బాడబు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసిస్టల పాత్ర చాలా కీలకమైందన్నారు. ఫార్మసిస్టులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల మీద ఒక సమగ్ర నివేదిక తయారు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ దష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని ఫార్మసిస్టులకు వారు హామీ ఇచ్చారు.

కేయూ విసిని వెంటనే బర్తరఫ్ చేయాలి: జంగా

నవతెలంగాణ-హన్మకొండ

అకారణంగా కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులను తీవ్రంగా కొట్టడానికి కారణమైన విసీని వెంటనే బర్తరఫ్ చేయాలని సోమవారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఇచ్చిన వరంగల్ బంద్ కు తన పూర్తి మద్దతు ఉంటుందని మాజీ డిసిసి అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా రాఘవరెడ్డి అన్నారు. సోమవారం ఆయన హనుమకొండ హంటర్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన విద్యార్థులపై అధికార బిఆర్ఎస్ పార్టీ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. నేటి బందుకు పిలుపునిచ్చిన కేయూ పీహెచ్డీ విద్యార్థులకు పూర్తి మద్దతు ఉంటుందని విసీ మీద తగిన చర్యలు తీసుకోవాలంటూ మండిపడ్డారు విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు మేల్కొని ఈ నియంతత్వ, నియంత, రాచరిక పాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని అంతమొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతిపత్రం



నవతెలంగాణ-కాజీపేట

డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ నందు గ్రేటర్ వరంగల్ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ లో 63వ డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను నగర కమిషనర్ కి వివరించి డివిజన్లో నీటి సరఫరా, సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్ లు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారాన్ని కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు మెమోరాండం



నవతెలంగాణ-శాయంపేట

దళిత బంధు పథకం కోసం తహసీల్దార్ కార్యాలయంలో కులం, ఆదాయం, నివాసం ధవీకరణ పత్రాలు జారీలో ఆలస్యం అవుతున్నందున దళిత బంధు దరఖాస్తు గడువును పెంచాలని సోమవారం ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తికి దళిత సంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా క్రాంత్ కుమార్ మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాల జారీతో దళిత బంధు పథకం దరఖాస్తు స్వీకరణను అధికారులు మరో రెండు రోజులు పెంచినప్పటికీ, సాంకేతిక కారణాలవల్ల ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని దరఖాస్తు గడువును మరో వారం రోజులపాటు పొడిగించాలని ఎంపీడీవోను కోరారు. దీనిపై ఎంపీడీవో కష్ణమూర్తి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, రాజు, సాంబయ్య పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఇందిర



నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని నాగారం గ్రామంలో సర్పంచ్ భాస్కర్ ఆహ్వానం మేరకు సోమవారం పోచ మ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంచార్జ్ సింగపురం ఇందిర హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘన్పూర్ మండల అధ్యక్షులు శివ కుమార్, యువ జన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, అధికార ప్రతినిధి భీమరాజు, సర్పంచ్ విజయ మనోహర్, స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్య నిర్వాహక అధ్యక్షులు అనిల్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంపత్, నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు నగేష్, రమేష్,శ్రీశైలం , దండు ఉపేందర్ , నాగారం యువజన కాంగ్రెస్ నాయకులు లవన్, కరుణాకర్ పాల్గొన్నారు.

విద్యార్థినీ, విద్యార్థులకు టై, బెల్ట్, ఐడీ కార్డ్స్ పంపిణీ



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కూనూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరికీ హైదరాబాద్ చెందిన ఎన్ఆర్ఐ కోరెం శ్వేత-హిరేన్ ప్రతాప్ రెడ్డి పాఠశాలలో చదువుతున్న సుమారు 130 మంది విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డ్స్ సుమారు 12వేల రూపాయల విలువ గల వస్తువులను ఉచితంగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చాలా కృతజ్ఞతతో రుణపడి ఉంటామని బాగా చదువుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ ఎండి. పర్వేజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసర్ల సురేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరం

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామంలో సోమవారం ఉచిత పశు గర్భ కోశ చికిత్స శిబిరం పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది.ఉప్పుగల్ పశువైద్యాధికారి డా.కే.శ్రీనాథ్ మాట్లాడుతూ రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పక వేయించుకోవాలని తెలియజేశారు. శిబిరంలో 68పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. వానాకాలం సీజన్లో పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా రైతులు పశువులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పశువుల పాకాల పరిశుభ్రత పాటించి పశువులను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వై.రాజేశ్వరరావు, గోపాలమిత్రలు కే.లచ్చయ్య, సి.హెచ్.నగేశ్, జి.రాజు, ఎన్.రమణాచారి ఎండీ. అయస్, యం.రవీందర్, పశుమిత్ర స్వప్న గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు.

రాంరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని రామచంద్రగుడెం గ్రామం నందు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల రాంరెడ్డి మరణించారు. సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గ్రామంలోని ఇంటిని సందర్శించి, రాంరెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, యూత్ మండల అధ్యక్షుడు శ్రీవారి, రవి ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి గ్రామ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దేవరుప్పుల

డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాలమేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అధ్వర్యంలో మండలంలోని గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా తీగల వెంకన్నను అ గ్రామంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్న యాదగిరి, బట్ట యాదగిరి, కడారి అంజయ్య,తీగల అంజయ్య, వంగాల మల్లయ్య,బట్టఅబ్బయ్య,కృష్ణ,కొండయ్య,వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ



నవతెలంగాణ-లింగాలగణపురం

మండల కేంద్రంలోపోలీస్ స్టేషన్‌ని సోమవారం స్టేషన్ఘన్పూర్ ఏసిపి శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్ స్టేషన్ అన్ని రికార్డులు, పోలీస్ స్టేషన్ పరిసరాలను క్రైమ్ వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని కోరారు. సిఐ శ్రీనివాస్‌రెడ్డి ఎస్ఐ ప్రవీణ్, పోలీస్‌స్టేషన్‌సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఝూన్సీరెడ్డి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వావిలాల గ్రామం చెందిన గాదగాని సుదర్శనం ఇటీవల మరణించగా సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి ఆదేశాల మేరకు వావిలాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోల. వేణు పార్టీ నాయకులతో కలిసి మతుడి కుటుంబాన్ని పరామర్శించి.5000 రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లబెల్లి విజయ్, అనపర్తి యాకయ్య, పెండ్లి రాములు,గుమ్మడి రాజు కొమురయ్య, కోల యాక య్యా, గాదగని మహేందర్, గుమ్మడి రాజు శ్రీనివాస్, కొనకటి వీరన్న, పెంతల మధు, ముస్కు శ్రీకాంత్, దొంగరి మురళి, గోనె కుమార్, అనపురపు హరీశ్, ఎండీ మహూబూబ్ పాష, మస్కు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మాలల్ని అణిచివేస్తున్న రాజకీయ పార్టీలు

పిల్లి సుధాకర్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మాలమహానాడు

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాలల పట్ల రాజకీయ కుట్ర ,15 ఏళ్ళు దాటినా రాజకీయ పార్టీలు టికెట్ ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని ,మాలల్ని అణచివేస్తున్న రాజకీయ పార్టీలకు రాబోయే ఎన్నికల్లో మాలల ఆగ్రహానికి గురి కావడం ఖాయమని రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మాలమహానాడు పిల్లి సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ హాజరై మాట్లాడుతూ మూడు సార్లు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ పార్టీలు యస్సీ రిజర్వుడు స్థానాలయినా వర్ధన్నపేట, స్టేషన్ ఘన్ పూర్ అసెంబ్లీ, వరంగల్ పార్లమెంట్ స్థానాలలో మాలలకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని వాపోయారు. మాలలకు టికెట్ ఇవ్వకుండా అణిచివేస్తున్న రాజకీయ పార్టీలకు మాలలు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ అశోద భాస్కర్, ఉమ్మడి వరంగల్ మహిళా అధ్యక్షురాలు మేదరి భవాని,అనిత, నాయకులు అంకేశ్వరపు రామ్ చందర్,బగునిగంటి నరేష్,ఎడ్ల భాస్కర్, సింగారపు రవి ప్రసాద్,రవి, సాత్విక్,తుంగ సాయి కుమార్, తుంగ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

టీపీసీసీ వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బోల్లపల్లి కృష్ణ

నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి

కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈసారి ఎన్నికల్లో స్టేషన్ఘన్పూర్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని టిపిసిసి వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ బోల్లపల్లి కృష్ణ అన్నారు. రఘునాథపల్లి మండలం మేకల గట్టు గ్రామంలో కృష్ణ నాయకత్వంలో జోడయాత్ర నిర్వహించారు. దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకంగా ఉద్యమించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని ఉద్యమంలో పేదల పక్షాన ఒక డాక్టర్ పోరాటం చేయడం జరిగిందని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 200 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తారని నిరుపేదలందరికీ ఐదు లక్షలకు ఇందిరమ్మ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బిక్షపతి నాయక్, గోపాల్ ఉడుత ఎంపిటిసి నారాయణ అంజయ్య ప్రకాష్ గ్రామ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆయంలోలక్షబిల్వార్చన

నవతెలంగాణ-పాలకుర్తి

మండలకేంద్రంలోనిశ్రీసోమేశ్వరలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవంలో భాగంగా ఆలయ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం క్షీరగిరి కొండపై కొలువై ఉన్న శివుడికి అత్యంత వైభవితంగా అర్చకులు లక్షబిల్వార్చన, స్వామి వారికి విఘ్నేశ్వరపూజ,పుణ్యాహవాచనం, పంచగవ్యము, అఖండదీపారాధన, అగ్నిప్రతిష్టాపన, నిర్వహించారు. శ్రావణ మాసం చివరి సోమవారం భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు,అర్చన నిర్వహించారు.

హిందూ, ముస్లీంల పేరుతో బీజేపీ రాద్ధాంతం...

రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచిన కేసీఆర్

వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో చాడా



నవతెలంగాణ-జనగామ

దేశంలో బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లింలపేరిట మతతత్వాన్ని నడిపిస్తూ రాద్ధాంతం చేస్తుందని సిపిఐజాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ చాడా వెంకట్ రెడ్డి అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సోమవారం జనగామలోని నల్లా నర్సింహులు విగ్రహం వద్ద ప్రారంభం అయ్యాయి. తెలంగాణ టైగర్, పోరాట యోధుడు నల్లా నర్సింహులు విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎంఎల్ఎ, సీపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అధ్యక్షత వహించగా చాడా వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ.లేదని, నైజాం మూఖలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రమహాసభ ఏర్పడి వీరోచిత పోరాటాలు చేస్తూ 10లక్షల ఎకరాల భూముల్ని పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంత పోరాటం జరగలేదని, ఇంక పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదుజిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాట ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ తాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుండన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని ప్రశ్నించారు. అసలు బిజెపి ఆనవాళ్ళు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. ఈ నెల 17న హెూం మంత్రి అమిత్ షా ఒకవైపు సోనియా గాంధీ మరో వైపు సభలు జరపడం సిగ్గుచేటన్నారు. వారికి ఏం హక్కుందని సభలు జరుపుతున్నారని దాదా వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఆనాడు జనగామ ప్రాంతం చిత్రహింసలకు గురైందని, దొడ్డి కొమురయ్య, సాకలి అయిలమ్మలు ఆ పోరాటంలో చనిపోయారన్నారు. కడవెండి, బైరాన్‌పల్లి, కూటిగలు, ధర్మారం, పరకాల అనేక గ్రామాల మీద పడి రజాకార్లు దోపిడి చేసి కర్కషంగా మనుషుల మాన, ప్రాణాలుతీశారన్నారు. ఆ త్యాగాలను పాలకులు గుర్తించడం లేదని, సాయుధ పోరాటం లేకుండా తెలంగాణ మరో పాకిస్తాన్ అయ్యేదన్న కేసీఆర్ ఎందుకు నాయకుల త్యాగాలు గుర్తించడం లేదని ప్రశ్నించారు.హైదరాబాద్‌లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు.

కుర్చి కోసమే పాకులాడుతున్న కేసీఆర్ : తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుర్చి కోసమే పాకులాడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావువమండిపడ్డారు. త్యాగాల పునాదుల మీద తెలంగాణ ఏర్పడిందని, అందులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతో వీరోచితమైందన్నారు. విగ్రహాలు ట్యాంక్ బండ్ పెడితే ఏమైందని ప్రశ్నించారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రోషయ్యను విమర్శించిన కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదని, అధికారంలో ఉన్నామనే నిర్వహిం చడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జనగామలో ప్రారంభించగా ఇక్కడ నుండి దేవరుప్పుల మండలం కామారెడ్డికి చేరుకొని అక్కడ బందగి స్తూపం వద్ద నివాళ్లు అర్పించారు. అనంతరం ధర్మారం గ్రామంలో రాను నాయక్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడి నుండి పాలకుర్తి గ్రామానికి చేరుకొని చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సాకలి అయిలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడంతో పాటు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, కార్య దర్శివర్గ సభ్యులు మంగళం పల్లి జనార్దన్, పట్టణ కార్యదర్శి కార్యదర్శి చొప్పరి సోమయ్య, జిల్లా సమితి సభ్యులు కావటి యాదగిరి, పాతూరి ప్రశాంత్, చింతకింది అరుణ. కేమిడి మల్లయ్య, రామకూర యాకుబ్ చల్లోజు మల్లేశం, గుండి స్వామి, సఖి పాల్గొన్నారు.

చాడా సమక్షంలో పలువురి చేరిక...

చాడా వెంకటరెడ్డి సమక్షంలో పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో పలువురు సిపిఐలో చేరారు. జోగు వర్మరాములు, నత్తమ్మ, పసునూరి పెద్దరాములు, గడ్డము, దండంపల్లి అజయ్ పాటు సుమారు 50 మంది వివిధ పార్టీల నుండి చేసారు. వారికి చాడా వెంకటరెడ్డి సిపిఐ జెండా మెడలో వేసి స్వాగతం పలికారు.

ప్రజలు కోరితేనే రాజకీయాల్లోకి వచ్చా

నాకంటూ ఎవ్వరూ శత్రువులు లేరు

కొందరూ అడ్డుతగిలేతెనే మున్సిపాలిటీ ఆగింది

రూ.48 లక్షల వ్యయంతో మార్కెట్‌లో పనులు

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నాకంటూ ఎవ్వరూ శత్రువులు లేరని, ఎవ్వరూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేయకూడదని తన వెంట గతం నుంచి ఏ టీముంటే..ప్రస్తుతం బీటీం ఉండి పని చేస్తుందని, మరో ఆరు నెలల్లో సీ టీం వస్తుందని, ఏ టీమైనా అందరూ ప్రజాసేవ కోసమే ముందుకు నడవాలని, స్థానిక నాయకత్వాన్ని రుచి చూపడం కోసం, ప్రజలు కోరితేనే రాజకీయాల్లోకి వచ్చానని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. రూ.48 లక్షల వ్యయంతో నియోజకవర్గ కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు, ఎడ్ల బండి విగ్రహ ప్రారంభోత్సవం, రైతు విశ్రాంతిభవన నిర్మాణ శంకుస్థాపనకు సోమవారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకంటూ ఎవరు శత్రువులు లేరని గ్రూపులు లేవని, ఆ అవకాశం నాకు లేదని, రాజకీయ నాయకుడిగా కాకుండా ప్రజల పక్షపాతిగా, ప్రజా నాయకుడినని, ప్రజలు కోరితేనే 40 యేండ్ల పవిత్ర వైద్య వృత్తిలో ఉండి, నియోజక వర్గమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళని, స్థానిక నాయకత్వమనే రుచిని, 2009 నుంచి 14ఏండ్లుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఈప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. ఘన్పూర్, శివునిపల్లి, చాగల్లు కలిపి గతంలోనే మున్సిపాలిటీ అయ్యేదని కొందరు అడ్డుపడడం వల్ల కాలేదని, స్థానిక ఎన్నికలకు ముందే మున్సిపాలిటీ అవుతుందని, అన్నీ పనులు పూర్తి చేసుకుని, నియోజకవర్గం నిండుకుండ లాగా ఉందని, ఎవ్వరికీ ఏ సమస్య ఎదురైనా పరిష్కరించేందుకు రెడ్ కార్పెట్ వేసి సిద్ధంగా ఉన్నానని అన్నారు. 2014లో గెలిచిన తర్వాత 2018 వరకు ఆరోజు నాతోపాటు గ్రామ స్థాయి నుంచి పదవుల్లో ప్రతీ ఒక్కరి సహకారంతో అభివృద్ధి, సంక్షేమంలో 4వ స్థానంలో నియోజక వర్గం నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, డీఎంఓ నరేంద్ర, డీఈఈ ఎల్లేష్, మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, మార్కెట్ కమిటీ సభ్యులు రంగు హరీష్, శ్యామ్ రెడ్డి, చిగురు సరిత, రాజన్ బాబు, పెంతల రాజ్ కుమార్, జొన్నల సోమేశ్వర్, ఐత సుప్రియ, వరుణ్ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసన

నవతెలంగాణ-రఘునాథపల్లి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనకు చరమగీతం తప్పదని ఆనందం పరాకాష్టకు చేరుతుందని టీడీపీ రాష్ట్ర సంస్కృతిక విభాగం రథసారథి ఎస్కే రాజు మండల అధ్యక్షులు చంద్రబాబు అన్నారు. సోమవారం హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిలో గల రఘునాథపల్లి కేంద్రంలోటీడీపీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని, వెంటనే చంద్రబాబు నాయుడు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేష్, ఎండి జాంగిర్, నర్సింగం పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబమైన కొల్లూరి యాదగిరి ఆదివారం మృతి చెందిన విషయం తెలుసుకొని కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకట రెడ్డి ఫౌండేషన్ సభ్యులు బొమ్మన ఆంజనేయులు గౌడ్ ,గుర్రం బాలరాజు, లక్కిరెడ్డి చందు,చిమ్మల సుధాకర్ ద్వారా మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మతుని కుటుంబానికి కేబీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించారు.మతుడి కుటుంబాన్ని పరామర్శించి మానవత్వ దృక్పథంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కేబీఆర్ ఫౌండేషన్ సభ్యులకు రజక సంఘం నాయకులు దేవరకొండ మల్లేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారీ, దేవరకొండ వెంకటయ్య, రాగి చెట్టు కిషన్, కర్రె నర్సయ్య, ఎండి దస్తగిరి, వెంకటయ్య, యాదగిరి అంజయ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ...

మండలంలోని ఆలింపురు గ్రామంలో దండాల నరేందర్ రెడ్డి తల్లి దండాల సరోజన మరియు దాసారం శ్రీనివాస్ చిన్నమ్మ దాసారం సరోజనల మరణ వార్త విషయాన్ని తెలుసుకొని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి మతుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ నరేడ్ల బాల్రెడ్డి బచ్చన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయకులు అంబదాస్ ఉపేందర్ రెడ్డి రమేష్ సంతోష్ రెడ్డి వారి కుటుంబాలను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గ్రామ శాఖ అధ్యక్షుని ఆర్థిక సహాయం...

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ వాసి మంగోల్ దేవదాసు మరణించడం జరిగింది.ఆకుటుంబానికి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్ గౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్ మల్లయ్య గౌడ్, భాస్కర్ రెడ్డి యూత్ అధ్యక్షులు మహేష్, చిటుకూరి రాజు ,బాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆరోగ్యలక్ష్మి కేంద్రం ప్రారంభం

నేడు మంగళవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డిడి యాదగిరి రెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఉదయం 9గంటలకు మహిళా ఆరోగ్యలక్ష్మి కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లులు ఎంపీపీ భావనల నాగజ్యోతి కృష్ణంరాజు తెలిపారు. అనంతరం రైతు వేదికలో వివిధ గ్రామాలకు సంబంధించిన కల్యాణలక్ష్మి చెక్కులను అందజేయబడును కావున మండల ఎంపీటీసీలు సర్పంచులు చైర్మన్లు జిల్లా మండల అధ్యక్ష, కార్యదర్శులు, బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

ఎస్‌బీఐ లైఫ్ ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ స్టడీ విడుదల

నవతెలంగాణ-వరంగల్

దేశంలో అత్యంత విశ్వసనీయమైన ప్రైవేట్ జీవిత బీమా సంస్థలలో ఒకట్కెన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, తమ సమగ్ర వినియోగదారు అధ్యయనం మూడవ ఎడిషన్ -'ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ స్టడీ (ఎఫ్ఐ) 3.0'ను 'వినియోగదారుల భ్రమలను తొలగించడం' పేరుతో ఆవిష్కరించింది. ఈ అధ్యయనం భారతీయ వినియోగదారుల మనస్సులను లోతుగా పరిశోధిస్తుంది. ఎస్‌బీఐ లైఫ్ నాలెడ్జ్ భాగస్వామి- డెలాయిట్ సహకారంతో ఈ అధ్యయనాన్ని ప్రారంభించింది. భారతదేశం నలుమూలలా కవర్ చేస్తూ 41 నగరాల్లోని 5,000 మంది స్పందనదారులను చేరుకుంది. 68% మంది వినియోగదారులు తాము తగినంతగా బీమా చేయబడ్డామని విశ్వసిస్తుండగా, కేవలం 6% మంది మాత్రమే వాస్తవంగా తగినంతగా బీమా కవరేజీ కలిగి వున్నారు. ఆశాజనకమైన 71% మంది బీమా లేని స్పందనదారులు 'ఆర్థిక రక్షణ' సాధించడానికి భీమా ఒక సంపూర్ణ అవసరం అని నమ్ముతున్నారు. బీమా చేయబడిన 83% మంది వ్యక్తులు ఆర్థిక స్థిరత్వంను సాధించడంలో బీమా క్లిష్టమైన స్వభావాన్ని గుర్తిస్తున్నారు. ఎస్‌బీఐ లైఫ్ ఫైనాన్షియల్ ఇమ్యూనిటీ స్టడీ 3.0 దీనిని వెల్లడిస్తుంది.

సర్వ మత ప్రార్థనలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసనలు



నవతెలంగాణ-జనగామ

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఉద్యోగులు సర్వమత ప్రార్థనలు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు జనగామ జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కార్యవర్గంతో కలిసి సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. ఉద్యోగులను ఉద్దేశించి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగులు మళ్లీ ఉద్యమాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తారని చెప్పి కనీసం ఉద్యోగులకు కనీస వేతన స్కేలు సైతం అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది రోజులుగా మగ్ర శిక్ష ఉద్యోగులు బైఠాయించి వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శించడం సరికాదన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయాలకు తాళాలు పడ్డ, ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియ, విద్యా వ్యవస్థలో పనులు సకాలంలో కాకపోవడంతో ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. కరోనా కష్టకాలంలో విద్యా వ్యవస్థ కుంటుపడిందని, మళ్లీ కాంట్రాక్టు ఉద్యోగుల నిరసనలతో విద్యా వ్యవస్థలో పనులన్నీ స్తంభించాయని అన్నారు. కానీ ప్రభుత్వం ఉద్యోగుల వేదనను పట్టించుకోకుండా కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తుందన్నారు. మండల విద్యా వనరుల కేంద్రాలలో సాంక్షన్ పోస్టులు కేటాయించాలని వాటిలో ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఇతర శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించినట్లే విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను సైతం రెగ్యులరైజ్ చేయాలని కోరారు. బహుజన సమాజ్వాద్ పార్టీ ఘనపూర్ నియోజక వర్గ ఇన్చార్జి పాలపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు బీఎస్పీ అండగా ఉంటుందని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో ఉద్యోగులను రెగ్యులర్ చేసేంతవరకు తాము సైతం ఉద్యమాలు చేస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మహబూబ్ రెడ్డి, బిఎస్పి జఫర్గడ్ మండల అధ్యక్షులు వంగాల కుమార్ , నాయకులు నీరటి దీపక్ , సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు బైరగోని దయాకర్ గౌడ్, రొయ్యల రాజు మార్గం నరసింహులు, బుర్రయకస్వామి, ఉమాపతి, యానానందం, సురేష్ , శ్రీనివాస్, రమేష్,అంకం లక్ష్మి, పుష్పలత, హరిత, రమాదేవి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

జనగామ సీపీఐ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి



నవతెలంగాణ-దేవరుప్పుల

భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో విస్నూర్ దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా అసువులు బాసిన అమరవీరుల జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని జనగామ నియోజకవర్గ సిపిఐ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజిరెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య అధ్యక్షతన మండల కేంద్రం నుంచి షేక్ బందగీ స్థూపం వరకు జీపు జాతాను నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ బందగీ స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ విస్నూర్ దేశ్ముఖ్ ,నిజాం నవాబు ,రాజకార్ల పాలన అంతం కేవలం సాయుధ పోరాట యోధుల వలన అయిందని అన్నారు .పది లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టులదే అని అన్నారు. ఈ వారం రోజులు పోరాట యోధులను స్మరించుకోవడం మన భాధ్యత .వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ,రాష్ట్ర సమితి సభ్యులు పోతులూరి సుగుణమ్మ,ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ ,జిల్లా సమితి సభ్యులు బిళ్ళ తిరుపతిరెడ్డి ,సోప్పరి సోమయ్య ,జెజగం ఎల్లయ్య తదితర కళాకారులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పోరెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కోత్తపల్లి గ్రామానికి చెందిన మాల మహానాడు యువజన కార్యదర్శి చంద్రశేఖర్ - భార్గవిల సోమవారం మండల కేంద్రంలో దీప్తి ఫంక్షన్ హల్ లో జరిగిన రిసెప్షన్ కు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, దీప్తి గ్రూప్ ఆఫ్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ ఉపేందర్, కందుల నరసింహులు, నీలం బిక్షపతి,శ్రీకాంత్, గుమ్మడవెల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్యాట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డా. బీఆర్ అంబేడ్కర్ జాతీయ అవార్డుకు ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు 2023గానూ, నియోజకవర్గంలోని పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన ఆకారపు దేవన్న ఎంపికయ్యారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ తనను గుర్తించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు 2023 కు ఎంపిక చేసినందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. బిఎస్పి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్ రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయ కుమార్ బీఎస్పీనియోజకవర్గం అధ్యక్షులు జిలకరరవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని కొత్తపేట ఎస్సీ కాలనీకి చెందిన బొడ్డు మణికంఠ 12,000/-, ములక నాగరాజు 11,500/- మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్, నాయకులు బోడ సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫోక్స్ కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష

రూ.4వేల రూపాయలు జరిమానా

నవతెలంగాణ-కురవి

మండలంలోని రాజోలు గ్రామా శివారు బాలు తండాకు చెందిన భూక్య ప్రసాద్‌కు బాలికను వేధించిన కేసులో ఏడాది జైలు శిక్ష , రూ. 4వేల రూపాయలు జరిమానా విధించినట్లు కురవి ఎస్సై గోపి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2021 సంవత్సరంలో ఓ మైనర్ బాలికను ప్రసాద్ వేధింపులకు గురిచేశాడని బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు దర్యాప్తు అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్ పంపిన సంగతి విధితమే. ఇట్టి కేసు విషయమై సోమవారం కోర్టులో నిందితున్ని హాజరు పరచగా వాదోప వాదనలు అనంతరం జిల్లా జడ్జి పీ.చంద్రశేఖర్ నిందితుడు ప్రసాద్ కు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఆకతాయిలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫోక్సో వంటి కఠిన చట్టాలున్నాయని హెచ్చరించారు. మహిళల పట్ల గౌరవంగా ఉండాలని ఎస్సై గోపి సూచించారు.

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మె







నవతెలంగాణ-మరిపెడ

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం సమ్మెను జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ ప్రారంభించారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సమ్మె ప్రారంభం సందర్భంలో రోడ్ వెంబడి వెళుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ అంగన్వాడి ఉద్యోగుల దగ్గరికి వచ్చి సమ్మెకు మద్దతు, సంఘీభావం తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అట్లాగే మీ ఉద్యోగ భద్రత గురించి ముఖ్యమంత్రి గతో చర్చించడం జరుగుతుందని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మరియు సీఐటీయూ జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, కొండ ఉప్పలయ్య, శ్రీను,వెంకన్న, అంగన్వాడి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మె పి.స్వరూప అధ్యక్షతన ప్రారంభించడం జరిగినది. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండా రాజన్న, సిఐటియూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఐసిడిఎస్ ప్రారంభించి 48 సంవత్సరాలు కావస్తుందని, అనేక సంవత్సరాల నుండి 1000 కండ్ల తోటి ఎదురుచూస్తున్న అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వాన్నికి నేటికీ పరిష్కరించలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి జిల్లా నాయకులు ఆర్. మల్లికాంబ, వెన్ను మోహన్, ఎస్ కే. నన్నేసాహెబ్, రూప్ల తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పర్మినెంట్ చేసి, కనీస వేతన చట్టం అమలు చేయాలని యుటిఎఫ్ వరంగల్ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు బందు నారాయణ, సిఐటియు జిల్లా నాయకులు జమ్ముల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు బంధు మహేందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సిఐటియు, ఎఐటియుసి) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్వాడి తొర్రూరు ప్రాజెక్ట్ సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు, ఏఐటియుసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎండి నజీర్, సుమన్ నాయక్, జితేందర్ రెడ్డి, సురేష్, ఏఐటీయూసీ నాయకులు మంగళపల్లి మల్లయ్య, ధర్మారపు ఎల్లయ్య, బిక్షపతి, అంగన్వాడి వర్కర్లు అండ్ హెల్పర్లు సుకన్య, లలిత, మంజుల, సాంబలక్ష్మి, పద్మారాణి, ప్రమీల, మనోధర, సైదాబీ, సురేఖ, రామనసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : అంగనవాడీలకు నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, రిటైర్డ్ బెన్ఫిట్స్ టీచర్లకు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని కోరుతూ నేటి నుండి నిరవదిక సమ్మె ప్రారంభం చేశారు. మొదటి రోజు సోమవారం మానుకోటలో ఓసీ క్లబ్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లు రేశపల్లి నవీన్, కుంట ఉపేందర్, నర్రా శ్రావణ్, కుమ్మరి కుంట్ల నాగన్న, మంద శంకర్, పెరుగు కుమార్, మహమూద్, లలిత, లక్ష్మి నర్సమ్మ, సౌమ్య,ప్రేమ లత, అండాలు, వీర లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

గార్ల : అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలను సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సమ్మెకు టిటిఎఫ్ రాష్ట్ర నాయకులు యం.శివ,శివ, భోజ్య, వీరు, శ్రీను, యూటిఎఫ్ మాజీ నాయకులు జె.నరసింహారావు,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రమా,ఉమా, రమణ,కౌసల్య, సుజాత తదితరులు సమ్మెకు సంఘిబావం తెలిపారు. ఈ సమ్మెలో యూనియన్ జిల్లా,మండల నాయకులు నిలాదేవి, టి.పద్మ, కె.వసంత, సుజాత,క్రిష్ణ కుమారి,ఎమ్మెల్య,విక్టోరియా, చంద్రకళ, రుక్కమ్మ,భాగ్యమ్మ,లక్ష్మీ తదితరులు ఉన్నారు.

కొత్తగూడ : అంగన్వాడీ టీచర్‌లకు వేతనాలు పెంచాలని అంగన్వాడి టీచర్స్ సంఘం ప్రతినిధులు బంగారి సమ్మక్క, గట్టి స్వరూపలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో సమ్మె చేపట్టారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు రూ 10 లక్షలు, మినీ టీచర్లకు రూ 5 లక్షలు బెనిఫిట్స్ అందజేయాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి నెలకు రూ 26 వేలు కనీస వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 14, 19, 8 లను వెంటనే సవరించాలన్నారు.ఈ సమ్మెలో శ్రీలత, లక్ష్మి, మౌనిక, స్వరూప, వనిత, సారమ్మ, అరుణ లతో పాటు మరో పదిహేను మంది అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

పెద్దవంగర : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపి, మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు గత ఎనిమిది సంవత్సరాలుగా పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, పర్మినెంట్, కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతలాంటి విషయాలను పట్టించుకోవడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పదవి విరమణ పొందే ఉద్యోగులకు గ్రాట్యూటీ, పెన్షన్ సౌకర్యాన్ని తెలంగాణలో కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు పసుల స్వరూప, యూనియన్ నాయకులు అంబికా, మమత, యాదమ్మ మంజుల, యాకలక్ష్మీ, బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్, బిజెవైఎం ప్రధాన కార్యదర్శి కుమార్, వరంగల్ జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షుడు బిక్షం నాయక్, కుమ్మరికుంట్ల శివ, భాస్కర్, ముఖేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : అంగన్వాడీ టీచర్లు ఆయాలు సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గూడూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు సబ్మిట్ చేపట్టారు. మొదటిరోజు ప్రారంభమైన సమ్మెకు మద్దతుగా ప్రతిపక్ష నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి సామి మండల అధ్యక్షులు లూనావత్ రమేష్ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు యాహూ పాషా, చంటి శ్రీపాల్ రెడ్డి మాకు మద్దతు పలికారు. ఈసమ్మెలో ప్రాజెక్టు అధ్యక్షురాలు తిరుపతమ్మ కార్యదర్శి రష్యా బేగం కోశాధికారి స్వరూప, మంజుల,లలిత పారిజాతం అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

గంగారం : సమస్యల పరిష్కారానికై అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ సోమవారం నాడు ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని తుండు దెబ్బ రాష్ట అధ్యక్షుడు యాదగిరి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సరస్వతి, పద్మ అధ్యక్షతన గత 14 రోజుల క్రితం సమ్మెలోకి వెళ్తామని సమ్మె నోటీసులు తెలంగాణ ఐసిడిఎస్ కమిషనర్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిందని అయినా ప్రభుత్వం సమస్యలు సమ్మెలోకి వెళుతున్న టీచర్స్ హెల్పర్స్ అంగన్వాడీ కేంద్రాల తాళాలు ఇవ్వాలని సెల్ ఫోన్లు తిరిగి ఇవ్వాలని లేకుంటే సమ్మె విరమించాలని ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతుందని సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం వర్కర్స్ పట్ల ఇలా నిరంకుశంగా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో నీలా, జ్యోతి,విజేయ పాల్గొన్నారు.

నరసింహుల్‌పేట : అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం అంగన్వాడి సంఘం నాయకురాలు లలిత మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి అంగన్వాడి టీచర్ల అందరిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో విమల, సరోజన, సుహాసిని, శ్రావణి పాల్గొన్నారు

చిన్నగూడూరు : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని దాశరధి ప్రాంగణంలో నిరవధిక సమ్మెను చేపట్టారు. సమ్మె ప్రారంభం సందర్భంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న సమ్మె యొక్క





ఉద్దేశాన్ని తెలిపారు. సెప్టెంబర్10 నాటికి అంగన్వాడి సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని లేనియెడల సెప్టెంబర్ 11 నుండి సీఐటీయు, అనుబంధ సంఘాల జేఏసీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వానికి పలు దఫాలుగా సమ్మె నోటీసులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సులోచన, ఉపాధ్యక్షురాలు జ్యోతి, కోశాధికారి వెంకట రత్నం, వరలక్ష్మి, సర్వర్ బి.కవిత, కవిత, సంధ్య, జ్యోతి, శ్రీమతి, సుమలత, ఎల్లమ్మ, ఆయాలు మౌనిక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



పేదల సంక్షేమాన్ని మరిచిన పాలకులు

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

పేదల సంక్షేమాన్ని మరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పిలుపు నిచ్చారు. సోమవారం మహబూబాబాద్‌లో మండ రాజన్న అధ్యక్షతన జరిగింది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని, విద్య వైద్యం ఖర్చులు భరించలేని విధంగా మారాయని, స్కూల్ ఫీజులు పుస్తకాల ధరలు రవాణా చార్జీలు ఆసుపత్రి ఫీజులు మందుల ధరలు కరెంటు చార్జీ పెంచి పేదలను పీల్చుకు తింటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ రాజన్న, అల్వాల వీరయ్య, సహాయ కార్యదర్శులు కుర్ర మహేష్, వంగూరు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, కే చంద్రకళ, చేపూరి గణేష్, జిల్లా కమిటీ సభ్యులు లింగోజి, బ్రహ్మచారి బల్లెం అనంతరావు, కుంట రామకృష్ణ,కొమ్మినేని రామేశ్వరం తగరం తిరుపతి వీరభద్రం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాస్య తండా అభివృద్ధి లక్ష్యం : సర్పంచ్ వెంకన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామంలో అన్ని మౌలిక అవస్థలను కల్పించి ఆ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆ గ్రామ సర్పంచ్ బుజ్జి వెకన్న ఎంపీటీసీ వేశాల కృష్ణ తెలిపారు. రామోజీ తండాలో మంచినీటి వసతి లక్ష్యంగా ఎంపిటిసి నిధుల నుండి సోమవారం బోర్వెంచే కార్యక్రమాన్ని ఎంపీటీసీ వేశాల కృష్ణ తీసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కాస్యా తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రామోజీ తండాలో ఎంపీటీసీ నిధులనుండి ఈ తండాకు నీటి వసతి కల్పించాలని ఉద్దేశంతో ఎంపీటీసీ నిధుల నుండి బోరు వేయించామని తెలిపారు. ఎంపీటీసీ వేశాల కృష్ణ నిధుల నుండి ఈ తండాకి బోరు వేయించడం మా తండవాస్ అదృష్టం అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వేసాల కృష్ణయ్య, ఉప సర్పంచ్ వీరన్న, లింగ్యసుఖ్య,చంద్రు, జెత్రమ్, వీరన్న, వెంకట్రం తదితర తండా ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ పీ. సరస్వతి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ పరిధిలోని 5, 7,9, 15వ వార్డ్ లందు ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టడానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్టు, వార్డుల వారిగా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15 వ వార్డులోని వెజ్, నాన్ వెజ్ మార్కెట్ను పరిశీలించి మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కుళ్లిపోయిన కూరగాయలను కంపోస్ట్ షెడ్డుకు తరలించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పార్క్ సందర్శించారు. పార్క్‌లో ఉన్న చెత్తాచెదారాన్ని సిబ్బందితో తీయించారు. కూలిన గోడ నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణం చేయవలెనని మేనేజర్ కు ఆదేశించారు. అనంతరం కోర్టు పరిసర ప్రాంతాలను పరిశీలించి శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. సహజంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ బండికి అందించాలన్నారు. సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ కవర్లను ప్రభుత్వం బ్యాన్ చేసినందున ప్రతి ఒక్కరూ క్లాత్ బ్యాగ్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ఎవరైతే ప్లాస్టిక్ వినియోగిం చినట్లయితే అట్టివారికి జరిమానా విధించబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు నగేష్

నవతెలంగాణ-తొర్రూరు

స్వర్ణకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు మామిళ్ళపల్లి నాగేష్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న అన్నారు. స్వర్ణకార సంఘ భవన నిర్మాణానికి మూడు గుంటల భూమి, రూ. 20 లక్షలు కేటాయించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్ రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాగేష్, వెంకన్నలు మాట్లాడుతూ బంగారంతో తయారు చేసిన వస్తువులను వినియోగదారులకు అందించి ప్రజల నమ్మకాన్ని స్వర్ణకారులు కాపాడుకుంటున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి తో వ్యాపార రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. స్వర్ణకారులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మంత్రి దయాకర్ రావు భరోసానిచ్చారన్నారు. బీసీలు వెనకబడినవారు కాదని, వెనక్కి నెట్టివేయబడినవారని వాపోయారు. సీఎం కేసీఆర్ ఈ పదేండ్ల కాలంలో వారి వెనుకబాటుతనాన్ని పోగొడుతున్నారని పేర్కొన్నారు. ఎకరం ధర రూ. 100 కోట్లు పలికే ప్రాంతాల్లో బీసీ కులాలకు ఆత్మగౌరవ స్థలాలను ఇచ్చారని ప్రశంసించారు. తమిళనాడు తరహాలో ఇక్కడా స్వర్ణకార సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. స్వర్ణకారుల ఆత్మహత్యలు నివారించాలని, కార్పొరేట్ నగల షాపుల వల్ల ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులకు చేయూతనందించాలని పేర్కొన్నారు. పుస్తెలు, మట్టెలు, ప్రధాన ఉంగరాలు, లక్ష్మీదేవి ప్రతిమలు స్వర్ణకారులే చేసే విధంగా ప్రభుత్వం అనుమతులు ఇవ్వా లని కోరారు. వయస్సు మళ్లిన స్వర్ణకారులకు పింఛన్ అందించాలన్నారు. కమ్యూనిటీ భవనానికి స్థలం, నిధులు మంజూరు చేయించడంలో సహకరించిన సంఘ గౌరవ సలహాదారు రామసహాయం కిషోర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి పోలోజు బిక్షపతి, నాయకులు తంగేళ్లపల్లి విష్ణు, పానుగంటి శ్రీనివాస్, ఇటికేల శామ్, ఇటికేల రాధాకృష్ణ, గజ్జేల ఉపేంద్ర చారి, పూసల భాస్కర చారి, ఇటికేల వేణు, దాస రోజు రమేష్, మోత్కూరి రాజేందర్, చిట్టిమల్ల కృష్ణయ్య, పెందోట కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని నెల్లికుదురు మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి దార స్నేహబిందు సమక్షంలో బిఆర్టీయు నుండి సిఐటియులో చేరారు. జిల్లా కేంద్రంలో సిఐటి ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో వారికి సిఐటియు కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ సమ్మె ప్రారంభమైన సందర్భంలో అంగన్వాడీలు సిఐటియులో చేరడం అభినందనీయమని అన్నారు. సిఐటియులో చేరిన వారిలో వీరలక్ష్మి, మహతి, సరస్వతి, జమాల్ బీ, పద్మ శ్రీదేవి, జ్యోతి, కవిత, అంబా, ఎల్లమ్మ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు ఆండాలు, మల్లికాంబ పాల్గొన్నారు.

ముదిరాజుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ అన్నారు. సోమవారం చిల్లంచర్ల గ్రామంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమన్నీ డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూగులోతు అరుణ్ రాంబాబు, జెడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి మారుతూ శారద రవీందర్ నాయక్ ,జిల్లా అధికారి అల్లు నాగమణి, జిల్లా మత్స్య మధ్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటార్ కొత్తూరు రమేష్ ,ప్రమోటార్స్ పిట్టల ధనుజయ్, చిన్నబోయిన అంజయ్య, జలక వీరయ్య ,సాదు రాములు, చంద్రమూర్తి, నర్సయ్య ,మంద వెంకన్న ,బీసు మల్లేశం, బయ్యా ఉపేందర్ ,వైస్ ఎంపీపీ గాద అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నూర్జహాన్ బేగం, ఎస్సీ సెల్ అధ్యక్షులు దూడపాక బుచ్చయ్య ,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అభియేద్దిన్ ,టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు లక్ష్మీ నర్స, గ్రామ శాఖ అధ్యక్షులు నూక అశోక్ ,మత్స్యశాఖ డైరెక్టర్ కోల వెంకన్న, చిన్నబోయిన ఉపేందర్, చిన్నబోయిన లక్ష్మయ్య ,గుడి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎరువులు మోతాదుకు మించి వాడవద్దు

నవతెలంగాణ-గార్ల

ప్రత్తి,వరి,మిర్చి తదితర పంటలకు మోతాదు కు మించి రసాయనిక ఎరువులు వాడ వద్దని తెగుళ్ళు, పురుగులకు సరైన మందులను వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు పిచికారీ చేయాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. మండలంలోని శేరిపురం గ్రామంలో వ్యవసాయ పంటలను రైతులతో కలిసి క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రత్తి,వరి,మిర్చి పంటలపై తెగుళ్ళు, పురుగులు, సూక్ష్మ దాతు లోపాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.ప్రస్తుతం ప్రత్తి పూత దశలో ఉందని దశలో రసం పీల్చే పురుగుల నిర్మూలన కు ధయోమిథాక్సమ్ 0.5 గ్రాములు లేదా ఎసిటామాప్రైడ్ 0.3 గ్రాములు ఒక లీటరు నీటికి పది గ్రామాల 19:19:19 తో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.మిర్చి వేరుకుళ్ళ,కాండం కుళ్ల తెగుళ్ళకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ ను 3 గ్రాములు ఒక లీటర్ నీటి కి కలిపి మొక్కల మొదల భాగంలో తడపాలని సూచించారు.ఆయిల్ ఫాం పంటకు పోడు భూములకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని లాబాధాయకమైన ఈ పంటలను సాగుచేసుకుని రైతులు సబ్సిడీ ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ క్షేత్ర స్థాయి పరిశీలనలో ఎఇవో శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్న బీఆర్ఎస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి ఎర్రబెల్లి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. పాలకుర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, నియోజకవర్గ రూపురేఖలు మారిపోయాయని వ్యాఖ్యానించారు. గ్రామాలు సైతం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడవద్దని భవిష్యత్తు మనదేనని, తమ కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

చిరు వ్యాపారస్తులకు రుణాలు మంజూరు చేయాలి

సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

నిరుపేదలకు చిరు వ్యాపారులకు బ్యాంకు ద్వారా ముద్ర లోన్లు మంజూరు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు లోని పిల్డ్ అఫిసర్ రవి కుమార్ కి వినతిపత్రం అందించే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేకమంది నిరుద్యోగులు నిరుపేదలు కుటుంబ పోషణకై చిన్న చిన్న చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.రోజు రోజుకు దరలు పెరుగుతున్న చాలీచాలని వేతనాలతో కుటుంబం రోజురోజుకు దిగజారి ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. చిరు వ్యాపారస్తులు పండ్లు కూరగాయలు రకరకాల చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబ పోషణకై బ్రతకడం కష్టమవుతూ ఆర్థికంగా నలిగిపోతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముద్ర లోన్ 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు పేదలకు నిరుద్యోగులకు అందించి ఆ కుటుంబాలకు సహాయం చేయాలని ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ స్కీమును అమలు చేయడంలో ప్రభుత్వ పాలకులు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తెలిపారు ఆల చేయని యెడల నిరుద్యోగులను చిరు వ్యాపారస్తులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బొల్లం ఎల్లయ్య జెల్ల వీరేంకులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల ఆశలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

అమరుల ఆశయాలను కొనసాగిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ గణపురం లక్ష్మణ్ అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో గల సాయుధ పోరాట యోధుల స్తూపానికి గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ బూరుగు యాదగిరి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రజెండా ఎగరవేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గణపురం లక్ష్మణ్ మాట్లాడుతూ సాయుధ పోరాట యోధుల ఆశయాలను కొనసాగిస్తామని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న పోరాటంలో, ఏ ఆశయాల కోసమైతే ప్రాణ త్యాగం చేసిన విద్యార్థుల బలిదానాలు ఈ రాష్ట్రంలో వృధాగా పోతున్నాయి తప్ప,, వారి ఆశయాలను నెరవేర్చలేదు. కాబట్టి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అమరవీరుల ఆశయాల సాధన కోసం మరొక ఉద్యమాన్ని నిర్మిస్తామని, ఏ ఆశయం సాధన కోసం రాష్ట్రాన్ని సాధించుకున్నాము, నీళ్లు, నిధులు, కొలువులు, నీళ్లు ఉన్నా, కొలువులు లేకుండా పోయినాయి. చదువుకున్న యువత ఇవాళ ఉపాధి అవకాశాలు లేక, రోడ్లమీద తిరిగే పరిస్థితి దాపురించింది. ఎన్ని మాటలు చెప్పినా ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు. ఇప్పటికైనా మన కొలువుల కోసం,పోరాటం చేద్దామని ,ఈ సందర్భంగా లక్ష్మణ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మెర ఎల్లయ్య , పబ్బోజుఏకాంత చారి, కోటగిరి కాంతం, గూడేల్లి ఎల్లయ్య ,దొనక యాకయ్య, బట్ట మేకల కొమరయ్య, లింగాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-గార్ల

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలి వెళ్తున్న ఆశ కార్యకర్తలను స్థానిక పోలీసులు ముందస్తుల అరెస్టులు చేసి సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్బందించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల నాయకురాలు రమాదేవి మాట్లాడుతూ ఆశా లపై పని భారాన్ని తగ్గించాలని జాబ్ చార్ట్ ను విడుదల చేయాలని,పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి ఎరియర్స్‌ను వెంటనే చెల్లించాలని,ఆశాలకు ప్రసూ సెలవు లపైన సర్క్యూలర్‌ను వెంటనే జారీ చేయాలని తదితర డిమాండ్ లను పరిష్కరించాలని కోరారు.ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టులను ఖండిస్తూ సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ పోలీసు స్టేషను కు వెళ్ళి సంఘిబావం తెలిపి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఆందోళన కు వెళ్తున్న 17 మంది ఆశా లను ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం అప్రజాస్వామికం అని ఖండించారు. అరెస్ట్ అయిన వారిలో ఆశా లు రమణ, దేవి,ఉమాదేవి, కౌసల్య,సుజాత,నీలా,వీరమ్మ,నిరోషా,శాంత,రమా,సత్యవతి, రత్తమ్మ, హైమావతి, కమిలి, భద్రమ్మ,పద్మ తదితరులు ఉన్నారు.

వ్యవసాయ బావిలో పడి వివాహిత మృతి

నవతెలంగాణ-గార్ల

బావిలో పడి వివాహిత మృతి చెందిన విషాద సంఘటన మండలంలోని తిర్లాపురం గ్రామంలోని కొత్త తండాలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, బంధువుల కథనం ప్రకారం కొత్త తండాకు చెందిన లావుడ్యా దేవి (25) అనే వివాహిత గ్రామ సమీపంలోని బావిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకుని జరిగిన ఘటన పై విచారణ చేస్తున్నారు. మృతురాలు దేవి కి ఇద్దరు కుమారులు సంతానం ఉన్నారు.దేవి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బావిలో పడి మృతి చెందిన వివాహిత దేవి ఆత్మహత్య చేసుకుందా? ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించారా? అనే వివరాలు తెలియాల్సి ఉంది.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులుగా బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజ్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజు కుమార్ ఎన్నికయ్యారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 8, 9, 10 తేదీల్లో సంగారెడ్డి లో జరిగిన రాష్ట్ర ప్లీనరీ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్న వివిధ జిల్లాల నుంచి వచ్చిన డెలిగేట్స్, రాష్ట్ర కమిటీ సభ్యులకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు విప్లవ వందనాలు తెలిపారు. రాష్ట్ర కమిటీ, ఆల్ ఇండియా కమిటీ ఇచ్చిన పిలుపులను జిల్లాలో ఇంప్లిమెంట్ చేస్తూ అదేవిధంగా భూపాలపల్లి జిల్లాలో ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాడుతామని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాల బలోపేతనికి కృషి చేస్తామని తెలిపారు.

ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన

జెడ్పీ చైర్మన్లు పుట్ట మధుకర్, జక్కు శ్రీ హర్షిని రాకేష్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధిలోనీ పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి అనుబంధ దేవాలయం శుభానంద దేవి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన 13న జరిగే కార్యక్రమానికి బీఆర్ ఎస్ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీహర్షినిరాకేష్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి ఆహ్వాన పత్రికను కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ లింగంపల్లి శ్రీనివాసరావు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్, ధర్మకర్తలు అడుప సమ్మయ్య, ప్రశాంత్ రెడ్డి, కామిడీ రామ్ రెడ్డి, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేయండి

మండలం అయ్యేంతవరకు ఉద్యమం
మల్లంపల్లి మండల సాధన జేఏసీ
అఖిలపక్ష ఆధ్వర్యంలో భారీ ర్యాలీ







నవతెలంగాణ- ములుగు

మాజీ జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ పేరు మీద మల్లంపల్లి నూతన మండలం ఏర్పాటు చేయాలని సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మల్లంపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మల్లంపల్లి మండల సాధన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ర్యాలీ, ధర్నాను మల్లంపల్లి మండల పరిధి 10 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలతోపాటు పెద్ద ఎత్తున నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మల్లంపల్లి సమీప 10 గ్రామ పంచాయతీల నుండి బైక్ ర్యాలీ, డప్పు చప్పులతో, కోలాట బందాలతో సుమారు 1000 మంది హాజరయ్యారు. కాగా జేఏసీ నిర్వహించిన ధర్నాకి మద్దతుగా మల్లంపల్లి స్వచ్ఛందంగా బంద్ పాటించి కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లంపల్లి 163 నేషనల్ హైవేపై గంటకు పైగా వాహనాలు నిలిచిపోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా జేఏసీ అధ్యక్షుడు .... మాట్లాడుతూ అన్ని పార్టీల ఎజెండా మల్లంపల్లి మండలం అన్నారు. ఎగిరిన ప్రతి పార్టీ జెండా ఇక్కడి ప్రజల ఆకాంక్ష మేరకు మండలాన్ని అడుగుతున్నాయని అన్నారు. 15 వేల పైగా ఓట్లు 30వేల పైగా జనాభాతోపాటు అన్ని అర్హతలు ఉన్న మల్లంపల్లి మండలం గా చేయాలని, ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మల్లంపల్లి మండలం ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం బాధాకరం అన్నారు. మల్లంపల్లి నుండి వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ఎర్రమట్టి మైనింగ్ రూపంలో ప్రభుత్వానికి తరలి వెళతున్నాయని అన్నారు. ఇక్కడ ప్రాంతాన్ని వెనుకబాటు గురి చేయడం తగదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీ ప్రకారం మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయకుంటే ప్రాణాలైనా అర్పించడానికి సిద్ధమని అన్నారు. అనంతరం మల్లంపల్లి ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ... రానున్న నెల రోజుల్లో మండలం ప్రకటించకుంటే అధికార పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్స్ అందరూ రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామ హెచ్చరించారు. మల్లంపల్లి సర్పంచ్ చంద కుమారస్వామి మాట్లాడుతూ... మండలం ఏర్పాటుకు పదిమంది గ్రామపంచాయతీ సర్పంచులతో రాజీనామాలు చేసి ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చంద కుమారస్వామి, భూక్య అనూష రాము,తిరుపతి, పాపా నాయక్, చందన యాకుబ్, అమర్ సింగ్, కల్పన రూప్ సింగ్, గోల్కొండ శైలజ సురేష్, సాంబయ్య, రాములు, మల్లంపల్లి చుట్టూ ఎంపీటీసీలు మాచర్ల ప్రభాకర్, శ్రీనివాస్, లాలు, బూర విజయలక్ష్మి భూక్య అమతమ్మ, మల్లంపల్లి మండలం సాధన జేఏసీ కమిటీ అధ్యక్షులు గోల్కొండ రాజు, గౌరవ అధ్యక్షులు ల్యాద శ్యామ రావు, నారోజు హరినాద్, గుండెబోయిన చంద్రయ్య దండిగా వెంకన్న, జేఏసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కార్యదర్శులు, ఎంపీటీసీ సమన్వయ కమిటీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, సర్పంచ్ సమన్వయ కమిటీ అధ్యక్షులు చంద కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రని తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం కేంద్రం లోని ప్రభుత్వ హాస్పిటల్‌లో త్వరలో ప్రారంభించనున్న డయాలసిస్ సెంటర్‌ను సోమవారం ఎమ్మెల్యే డి.శ్రీధర్ బాబు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... డయాలసిస్ సెంటర్ కి సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉన్నా ఇప్పటివరకు డయాలసిస్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. కలెక్టర్, సంబంధిత అధికారులతో ఫోన్లు మాట్లాడి డయాలసిస్ సెంటర్‌ను త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్న రోగులను పరామర్శించడం జరిగింది. మహేదేవ్ పూర్, పలిమల మండల పరిధి గ్రామాల ప్రజలు అకాల వర్షాల కారణంగా విష జ్వరాల బరిన పడుతున్నారని, అత్యవసర సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. హాస్పటల్ మొత్తం సానిటైజేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ల కొరత ఉన్నందున జిల్లా కలెక్టర్ డీఎంహెచ్‌ఓతో మాట్లాడి వైద్యులను భర్తీ చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ రాణిబాయ్, జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీటీసీలు ఆకుతోట సుధాకర్ మంచినీళ్ల దుర్గయ్య, డాక్టర్ చంద్రశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మండల అధ్యక్షులు ఎండీ అక్బర్, మండల యూత్ అధ్యక్షులు అశోక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే డి శ్రీధర్ బాబు మండలంలోని40 మందికి కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వంమంజూరు చేస్తున్న కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ లకుఏ ఒక్క రూపాయి కూడా అధికారులకు ఇవ్వకూడదని అన్నారు. ఒకవేళ ఎవరైనా తీసుకుంటే తాసిల్దార్‌కు చెప్పాలని కోరారు. ఎంపీపీ రాణిభాయ్, జెడ్పీటీసీ గుడాల అరుణ తాసిల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీఓ ప్రసాద్ ఆకుతోట సుధాకర్, మంచినీళ్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ పనులు సులభతరం

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నూతన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాలు ఏర్పాటు ద్వారా ఇంజినీరింగ్ పనులు సులభతరంగా పూర్తవుతాయని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం భూపాల పల్లి జిల్లాకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన డివిజన్ క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాలను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ... భూపాలపల్లి జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఏర్పాటుకు భూమి కేటాయింపులు చేశామని, భూపాలపల్లి జిల్లాలో ఇటీవలే రిజిస్ట్రేషన్ కార్యాలయం, లేబర్ కార్యాలయం ప్రారంభించుకున్నామని అన్నారు. జిల్లాలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం ములుగు కేంద్రంలో ఉండటం వల్ల ఇప్పటివరకు కొంత ఇబ్బంది ఎదురయ్యేదని, స్థానిక ఎమ్మెల్యే కషి ఫలితంగా సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయాన్ని, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని భూపాలపల్లి జిల్లాకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి సంవత్సరం భూపాలపల్లి జిల్లాలో దాదాపు 30 నుంచి 40 కోట్ల వరకు పంచాయతీరాజ్ విభాగంలో అభివద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయడం జరుగుతుందని, భూపాల్ పల్లి జిల్లాలో డివిజన్ సబ్ డివిజన్ కార్యాలయాల ఏర్పాటుతో ఇంజనీరింగ్ పనులు సులభతరంగా పూర్తవుతాయని, పనులపై మరింత పరిరక్షణ పెరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం, క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేశామని త్వరలో సమకత కలెక్టరేట్ ప్రారంభించిన తర్వాత ఇతర మరో చోటకు తరలిస్తామని తెలిపారు. ఇంజనీరింగ్ పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లు ఇకపై ములుగు వెళ్లాల్సిన అవసరం లేదని, జిల్లాలో పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం ఏర్పడినందున ఇకపై పనులు మరింత సమర్ధవంతంగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ పంచాయతీరాజ్ దిలీప్, డి.ఈ.లు సాయిలు, శేషగిరి, వెంకటేశ్వర్లు, అత్మారం, సంబంధిత అధికారులు, సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 56 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను, పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

అధికారంలోకి రాగానే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

నమ్మిన యువతను నట్టేట ముంచిన కేసీఆర్
కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ - ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవిపేట గ్రామములో సోమవారం జరిగిన యువజన కాంగ్రెస్ మండల సమావేశం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియామకాల నినాదంతో ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం కానీ గడిచిన 9 ఏళ్లలో ఉద్యోగాల భర్తీ విషయంలో మోసం చేస్తూ వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో 1.92 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని బిస్వాల్ కమిటీ చెప్పగా ఆ ఖాళీలను ఇప్పటివరకు భర్తీ చేయలేదన్నారు. సీఎంకు నిరుద్యోగ యువత తగిన బుద్ది చెపుతారని అన్నారు. ప్రజాక్షేత్రంలో తాను చేసే సేవలను జీర్ణించుకోని బీఆర్ఎస్ నాయకులు కొంత మంది తనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఏదైనా ఉటే ప్రజా క్షేత్రంలో తేల్చుకుందామని అన్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసిన ములుగు నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. తనను ఆదరించాలని అన్నారు. అనంతరం వేంకటా పూర్ గ్రామానికి చెందిన 50 మంది, లక్ష్మి దేవి పేట గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,ఎన్ ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి,జిల్లా నాయకులు చెన్నోజు సూర్య నారాయణ,బండి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టే కోళ్ల వెంకటేష్,జిల్లా అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఈర్ల చిరంజీవి పాల్గొన్నారు.

రాష్ట్ర అభివద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని పస్రా చల్వాయి గ్రామాల నుండి 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సీతక్క సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గతంలో రెండు సార్లు బీఆర్ఎస్‌కు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి కుటుంబ పాలన సాగిస్తున్నారని అన్నారు. ఆ పార్టీని అందులో ఉండే వారే ఇప్పుడు చీత్కరించుకొనే పరిస్థితి తలెత్తిందని అన్నారు. ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం అధికార పార్టీ నాయకులు మోసం చేసేందుకు వస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసగించాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కోసమే షీ టీం ఏర్పాటు

షీ టీం ఇన్‌చార్జి సీఐ అజయ్



నవతెలంగాణ-గణపురం

మహిళల భద్రత కోసమే షీ టీం పనిచేస్తున్నట్లు షీ టీం ఇన్చార్జి సీఐ అజయ్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని వారాంతపు సంతలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు విద్యార్థినీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ మీద అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సైబర్ నేరాల కు గురికా ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే 19 30 కి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రీలత దేవేంద్ర,శిరీష , హెచ్ సి సజిద్, పీసీ నరేశ్,,ఇర్ఫన్, తదితరులు పాల్గొన్నారు.

బెగ్లూర్‌లో జ్యోతి పెస్టిసైడ్స్, సీడ్స్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామంలో భరాస మండల నాయకులు చల్ల ఓదెలు, కారు సమ్మయ్య నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతి పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ షాప్ ను సోమవారం మహాదేవపూర్ సర్పంచ్ శ్రీపతిబాపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు,పురుగు మందులు,ఎరువులు సరసమైన ధరలకు అందించడానికి నూతనంగా వ్యాపారం ప్రారంభించడం అభినందనీయమని రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి అన్నారు. వ్యాపారంలో పోటీ అవసరమని,వ్యవసాయానికి,రైతులకు సేవా కేంద్రాలుగా పెస్టిసైడ్స్, సీడ్స్ షాప్‌లు ఉపయోగపడతాయని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. నాడు మండల కేంద్రానికే పరిమితమైన షాప్‌లతో నేడు గ్రామాల్లోని షాప్ లు వ్యాపారంలో పోటీ పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు సుంకె మధు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ సర్కారు చెప్పేదొకటి... చేసేదొకటి

సాయుధ పోరాటానికి
మతంరంగు అంటగడుతున్నారు
సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకురాలు అరుణ జ్యోతి



నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర మోడీ సర్కార్ చెప్పేదొకటి చేసేది మరొకటి అని సాయుధ పోరాటానికి మతం రంగు అంటకడుతున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకురాలు అరుణ జ్యోతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని మల్లు స్వరాజ్యం స్మారక భవనంలో ఏర్పాటు చేసిన సాయుధ పోరాట వార్షికోత్సవ సభకు జిల్లా కార్యదర్శి బందు సాయిలు అధ్యక్షత వహించగా అరుణ జ్యోతి హాజరై మాట్లాడారు. చారిత్రక తెలంగాణ రైతన్న సాయుధ పోరాట చరిత్రను ముస్లిం రాజు పై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేయడంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర దాగుందని అన్నారు. బీజేపీ దాని అనుబంధ సంఘాలు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో జరుగుతున్న జీ20 అంతర్జాతీయ సదస్సులో విద్వేషాలు వద్దు అనే తీర్మానాన్ని ప్రధాని మోడీ ప్రవేశపెట్టి ఆమోదించుకున్నారని ఎద్దేవా చేశారు. చెప్పే మాటకు చేసే పనికి సంబంధం ఉండదని అన్నారు. బ్రిటిషర్లకు సలాం కొట్టిన ఆర్ఎస్ఎస్ సంగ్‌పరివార్ శక్తులు ఇప్పుడు తెలంగాణ విమోచన దినం జరుపుతామని బయలు దేరాయన్నారు. అనేక త్యాగాలతో కులమతాలకతీతంగా ఐక్యంగా జరిగిన పోరాట చరిత్రను మత ఘర్షణలుగా చిత్రీకరిస్తూ ఆర్ఎస్ఎస్ బిజెపి తన అనుబంధ సంస్థలు ప్రచారం చేస్తున్నాయని అలాంటి చర్యల్ని సహించబోమని హెచ్చరించారు. ప్రజా పోరాటం ఉదతంగా ఉన్న సమయంలో హైదరాబాదు ఆర్య సమాజ పేరుతో జమ్ము కాశ్మీర్లో ప్రజా పరిషత్ పేరుతో రాజులో రాజరికలు అనుకూలంగా ప్రజల్లో విభజన తెచ్చే చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. కానీ భూమి మాది దేశం మాది అని కమ్యూనిస్టు నినాదముకు తలవంచగా తప్ప లేదన్నారు. మణిపూర్ లోని డబుల్ ఇంజైన సర్కారు గ్రామాల్లో ఉదత్తులు సష్టించి అమాయక గిరిజనులను ఊసకోత కోస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ మహిళలపై అగత్యాలకు పాల్పడుతున్నారని కండ్ల ముందే తండ్రిని సోదరుని చంపి నగ్నంగా ఊరోంగిస్తూ సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ డబల్ ఇంజన్ సర్కారు కారణమని విమర్శించారు. మరోవైపు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను ఆదాని అంబానీలకు దూసి పెడుతుందని రాత్రికి రాత్రే వాళ్ళు లక్షల కోట్లకు అధిపతి అవుతున్నారని అన్నారు. గ్రామీణంలోని పేదలు మాత్రం సరియైన ఉపాధి లేక పనికి ఆహార పథకం ద్వారా ఆరోజు వారి ఆదాయంతో బతుకులు ఏడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రిజించడంలో కేంద్రము గోరంగా విఫలమైందని చెప్పారు. కమ్యూనిస్టు యోధులు పుచ్చలపల్లి సుందరయ్య మల్లు స్వరాజ్యం వంటి నేతలు ఆదర్శాలు వంటి స్ఫూర్తితో మతోన్మాద శక్తులు ప్రజాకంటక ప్రభుత్వాల బుల్డోజర్ రాజకీయాలను అడ్డుకుంటాయని ఎర్రజెండా ఎప్పుడూ పేదల పక్షమే నిలుస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వాలతో కొట్లాడుతున్నామని అంతిమ విజయం సాధించేదాకా విశ్రమించేది లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, మహేందర్, క్రాంతి, గోలి శ్రీనివాసరెడ్డి, ఉషారాణి, కోసర్ రమేష్, తోట శ్రావణ్,ఏ రమేష్ శేఖరు,కోమల, రజిత, సుజాత, రాజేందర్,సురేష్,రవికుమార్, చిర్ర మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరుపల్లిలో వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ - కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతీ గుంటూరు పల్లి హెచ్ పి పెట్రోల్ పంపు ఎదురుగా జాతీయ రహదారిపై ఆనుకొని ఉన్న ఇంటిలో ఒక వ్యక్తి ఆదివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే... మండలంలోని కొత్త పెల్లికి గ్రామాని చెందిన నారాయణ సింగ్(55) పెట్రోల్ పంపు ఎదురుగా తన సొంత బిల్డింగులో నివాసం ఉంటున్నాడు. ఆదివారం నారాయణ సింగ్ తన ఇంట్లో నిద్రించాడు. తన వద్ద కొంత బంగారం, నగదు ఇంటిలో ఉన్నట్లు సమాచారం. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి చొరబడి కట్టెలతో, కత్తితో దాడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు. సంఘటన స్థలాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కర్ణాకర్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, సిఐ రంజిత్ రావు, కాటారం ఎస్సైలు సందర్శించారు. శరీరంపై కత్తిపోట్లు ఉన్న నేపథ్యంలో , క్లూస్ టీం ను రంగంలోకి దించారు. కాగా హంతకులు ఎవరనేది త్వరలోనే తేలుస్తామని పోలీసులు విలేకరులకు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు. నారాయణ సింఘ్ కు కుటుంబ సభ్యులు ఎవరూ లేరు. దాంతో కొత్తపల్లి లో ఉంటున్న ఆయన అన్న కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలం వద్దకు చేరుకున్నారు.

సరైన పోషణతో సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

సరైన పోషణతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని జిల్లా ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం మండలం లోని అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించి, పరిసరాలను, కిచెన్ రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు, తల్లులు, బాలింతలు అందరూ సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యేక పెరుగుదల పర్యవేక్షణ డ్రైవ్ అన్ని అంగన్ వాడి కేంద్రాలలో నిర్వహించాలని అన్నారు. తక్కువ, అతి తక్కువ బరువున్న పిల్లల తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. కిశోర బాలికలకు కిశోరామతం అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో జనాభా, పోషణ వివరాలను పరిశీలించారు. జిల్లాలో కొందరు అంగన్వాడీ టీచర్లు లు సమ్మె లో వెళ్తున్న కారణంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని వారి పరిధి అంగన్వాడీ సెంటర్లను ఓపెన్ చేసి లబ్దిదారులకు సర్వీసెస్ డెలివరీ చేయాలనీ, పంచాయతీ రాజ్ సిబ్బంది సహకరించాలని కోరారు. ఐసిడిఎస్ సిబ్బంది కూడా సేవలు అందేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ ప్రేమలత, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సబ్ ఇంజినీరింగ్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో నూతన పంచాయతీ రాజ్ సబ్ ఇంజనీరింగ్ కార్యాలయంను ములుగు జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ బడే నాగజ్యోతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ నాగజ్యోతి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన సేవలను వినియోగించు కోవాలని కోరారు. ములుగు జిల్లా ఏర్పాటు తరువాత అభివద్ధి పనులు ము మ్మరంగా సాగుతున్నాయన్నారు. రాబోయే ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ తుమ్మల హరిబాబు,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,సురపనేని సాయి బాబు,ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, కో ఆప్షన్ బాబర్,ఉప సర్పంచ్ అల్లంనేని హనుమంతరావు, లకావత్ నర్సింహ నాయక్,మధు సుధన్ రెడ్డి,అక్కినపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల వినూత్న నిరసనలు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్/ములుగు

విద్యాశాఖలో పని చేయుచున్న 'సమగ్ర శిక్షా ' ఉద్యోగుల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో 11 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలో భాగంగా సోమవారం డప్పు, వాయిద్యాలతో నిరసన తెలిపారు. ఈ దీక్షలకు మద్దతుగా యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, తిరుపతిరెడ్డి, జెనరల్ సెక్రెటరీ రమేష్ , ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కొత్తూరి రవీందర్, సభ్యులు మంద రవి, కండె రవి, మంగాళ్లపల్లి రాజ కుమార్, చిట్యాల శ్రీనివాస్, మందపల్లి హరీష్, దోమాటి రవీందర్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. 16 సంవత్సరాలుగా విద్యాశాఖ 'సమగ్ర శిక్షలోని వివిధ విభాగాల్లో కాంట్రాక్టు విధానంలో చాలిచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయకపోవడం విచారకరం అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని క్రమబద్దీ కరించాలని, అప్పటి వరకు మినిమం టైం స్కేల్ ను 2019 నుండి వర్తింప చేసి దాదాపు 22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షులు ఆర్ సహదేవ్, వరంగల్ రూరల్ జిల్లా జేఏసీ అధ్యక్షులు డి శ్రీధర్, భూపాలపల్లి జేఏసీ అధ్యక్షులు వసంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి తోకల వేణు, వర్కింగ్ ప్రసిడెంట్ చాంద్ పాషా, కోశాధికారి చంద్రకళ, కార్యవర్గ సభ్యులు సంపత్, చంద్రమౌళి, రాజయ్య, వెంకన్న, శ్రీనివాస్, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో నిరసన

ములుగు జిల్లాలోని విద్యా శాఖ సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రిలే నిరాహారదీక్షలు ఎనిమిదో రోజు వంటా వార్పు నిరసనతో కొనసాగించారు. కలెక్టర్ కార్యాలయం రోడ్డులో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మన పరిస్థితిని అర్థం చేసుకున్న టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య సాయంతో వంటావార్పు కార్యక్రమం నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించాలని కోరారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. టీపీటీఎఫ్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు జి రాందేవ్ మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులకు 10 లక్షల జీవిత బీమా, 5 లక్షల ఆరోగ్య బీమా అమలు చేయాలని కోరారు. ములుగు మండల టీపీటీఎఫ్ అధ్యక్షులు వి స్వామి ప్రధాన కార్యదర్శి, వి శ్యామ్‌లు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎండి సర్వర్ అహ్మద్ పాల్గొని సమగ్ర శిక్షా ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ములుగు జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, ఉపాధ్యక్షులు భూరెడ్డి విష్ణు, కోశాధికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను హతమార్చిన భర్తకు రిమాండ్

నవతెలంగాణ-గణపురం

మరదలు మోజులో పడి భార్యను హతమార్చిన భర్తను పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపిన సంఘటన గణపురం మండలంలో చోటుచేసుకుంది.చిట్యాల సీఐ వేణు చందర్ కథనం ప్రకారం గణపురం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన జక్కుల కుమారస్వామి కి జూజరీ ఐలయ్య కూతురు శారదను ఇచ్చి వివాహం చేశారు. వీరి కాపురం సజావుగా సాగింది. ఈక్రమంలో శారద గర్భందాల్చింది. అక్క శారద ను చూసేందుకు చెల్లెలు శారద ఇంటికి వచ్చింది. దీంతో కుమారస్వామి మరదలు పై కన్నేశాడు. దీంతో ఇద్దరి మధ్య అక్రమ సంబంధం ఏర్పడింది. దీంతో ఇద్దరి మధ్య ఉన్న వ్యవహారాన్ని పసిగట్టిన శారద నిలదీయగా కోపోద్రిక్తుడైన కుమారస్వామి భార్య శారదను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని 2023 ఏప్రిల్ 24న హతమార్చాడు. తన భార్య అనారోగ్యంతో చనిపోయిందని చుట్టుపక్కల వారిని గ్రామస్తులను నమ్మించాడు. దీంతో శారద తండ్రి జాజురి ఐలయ్య అనుమానస్పద స్థితిలో తన కూతురు చనిపోయిందని గణపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో చిట్యాల సిఐ వేణు చందర్, ఎస్సై సాంబమూర్తి కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. కుమారస్వామి కోసం గాలింపు చర్యలు చేపట్టి కుమారస్వామిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. దీంతో కుమారస్వామి తన భార్య శారదను చంపినట్లు ఒప్పుకోవడంతో సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ వేణుచందర్ తెలిపారు.



తాత్కాలిక ఎంపీడీఓగా ఆలేటి సుదర్శన్

నవతెలంగాణ-మంగపేట



మండల పరిషత్ తాత్కాలిక అభివృద్ధి అధికారిగా సూపరిన్‌డెంట్ ఆలేటి సుదర్శన్‌ను నియమించారు. ప్రస్తుత మండల పరిషత్‌అభివృద్ధి అధికారి కర్నాటి శ్రీధర్ అనారోగ్య కారణలతో సెలవుపై వెళ్లడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సుదర్శన్‌ను నియమిస్తూ కలెక్టర్ కార్యాలయ సిఈఓ ప్రసూణారాణి సోమవారం ఉత్తర్వులు జారి చేసినట్లు కార్యాలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

కాళేశ్వరం దేవస్థానానికి

రూ.25,79,956 ఆదాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం 17 నుండి ఈనెల 10 వరకు శ్రావణమాసం సందర్భంగా వివిధ రకాల పూజలు, ప్రసాదాలు గదులు, అభిషేకాల ద్వారా రూ.25,79,956 ఆదాయం సమకూరిందని ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ఈవో మహేష్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ డైరెక్టర్లు సోమవారం ఒక ప్రకటన తెలిపారు.

అంగన్వాడీల నిరవధిక సమ్మె ప్రారంభం

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ - ములుగు

ఆశ వర్కర్ల కు ఫిక్స్ వేతనం అమలు చేయాలని చలో హెల్త్ కమిషనర్ కార్యాలయం ఆశ వర్కర్లను, నిరవధిక సమ్మె శాంతియుతంగా చేస్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో ఆశ వర్కర్లు సుమారు వందమందిని, అంగన్వాడి టీచర్లు ఆయాలు సుమారు 150 మందిని అరెస్టు చేయడం నియంత పోకడలకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతియుతంగా తమ కోరికలను ప్రభుత్వానికి తెలిసే విధంగా నిరసనలు కూడా చేయనీయకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్బంధ చర్యలను వెంటనే ఆపాలని, ఆశాలు అంగన్వాడీలు తమ హక్కుల సాధనకు ధైర్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. వారి పోరాటాలకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు.

ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ - కాటారం

జీతాలు పెంచాలనే డిమాండ్‌తో హైదరాబాదులో జరగనున్న సమావేశానికి తరలి వెళ్తున్న ఆశ కార్యకర్తలను కాటారం పోలీసులు సోమవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. చాలీచాలని జీతంతో పనిచేస్తున్నామని, 18 వేల రూపాయల జీతం చెల్లించాలని డిమాండ్ ను ఆశా కార్యకర్తలు కమిషనర్ దష్టికి తీసుకు వెళ్లడానికి ధర్నాకు వెళుతుండగా పోలీసులు అరెస్టు చేశారని ఆశా కార్యకర్తలు తెలిపారు . ప్రజాస్వామ్యయుతంగా తమ సమస్యలను పరిష్కరించుకోనీయకుండా పోలీసులు అడ్డుకోవడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలు కుంభం రాజేశ్వరి, మాచర్ల రమాదేవి, దుంపల పద్మ, అక్కపాక లత, మిడిదొడ్డి శారద, ఎండి రుక్సానా, మంతెన రాజేశ్వరి, కండెల స్వరూప, ఖమ్మం లలిత అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.



శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారు

ఆశా యూనియన్ (సీఐటీయూ) జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ - ములుగు

క్షేత్ర స్థాయిలో అందరికి నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్నా ఆశాలకు ఫిక్స్ వేతనాలు అందించకుండా పనిని బట్టి పారితోషికాలు పేరుతో శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ విమర్శించారు. ఆశా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆశా లకు ఫిక్స్ వేతనాలు 18 వేలు ఇవ్వాలని హెల్త్ కార్డులు ప్రమాదబీమా ఏఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు మొదటి ప్రియార్టీ ఇవ్వాలని తదితర సమస్య లపరిష్కారం కొరకు సోమవారం ఆరోగ్య శాఖ కమిషనర్ ఆఫీస్ ముందుఆశా రాష్ట్ర కమిటీ ధర్నా కు పిలుపు నివ్వగా జిల్లా లోని 15 పిహెచ్సి ల లో ఆశా యూనియన్ జిల్లా నాయకులు రత్నం రాజేందర్ తో సహా 480 మంది ఆశా లను అక్రమంగాఎక్కడ క క్క డఅరెస్టు చేయడం సమంజసం కాదని రవిగౌడ్ అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఆషాలతో చర్చలు జరిపి ఆశాలకు ఫిక్స్ వేతనం ఇతర సమస్య లు పరిష్కారం చేయాలనీ అన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే మరో 106 రోజుల సమ్మె తప్పదని రవిగౌడ్ అన్నారు. బంగారు తెలంగాణ లో సమస్య లు పరిష్కారం చేయాలని అడిగితే అరెస్ట్ చేయడం సరికాదన్నారు.



రిలే నిరాహార దీక్షలు విజయవంతం చేయాలి

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 12 ,13 తేదీలలో జరగబోయే రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని విద్యుత్ తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, కోసరి భాస్కర్, మోత్కూరి కోటి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో సర్కిల్ ఆఫీస్ ముందు జరగబోయే రిలే నిరాహార దీక్షలలో ఆర్టిజన్స్ మరియు అన్మాండ్ మీటర్ రీడర్స్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షుడు బత్తుల రాజేందర్, సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, కార్మికులు రవీందర్, హరిచందర్, సమ్మయ్య ,ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

పేదలందరికి గృహలక్ష్మీ వర్తింపజేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-మంగపేట



గృహలక్ష్మీ పథకాన్ని రాష్ట్రంలోని నిరుపేదలందరికి వర్తింపజేయాలని కోరుతూ ఆదివారం కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు తహశీల్దార్ కార్యాలయం ముందు పెద్ద యెత్తున ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా గృహలక్ష్మి పథకం అమలులో పారదర్శకత వుండేలా చర్యలు తీసుకోవాలని కోరతూ వినతి పత్రాన్ని ఆర్ఐ అందించారు. అనతరం మైల జయరాంరెడ్డి మాట్లాడుతూ మండలంలో బీఆర్ఎస్ నాయకుల తీరు ఈ పథకం అమలుపై అనమానాలకు తావిస్తుందని అన్నారు. గ్రామల్లోని బీఆర్ఎస్ కార్యకర్తలకే ఏకగ్రీవంగా గృహలక్ష్మీ ఇండ్లని బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఇది అప్రజాస్వామికమని జయరాంరెడ్డి మండిపడ్డారు. గ్రామల్లో గ్రామ సభలు నిర్వహించి పార్టీల వ్యత్యాసం చూపకుండా ప్రజల సమక్షంలో తీర్మానాలు చేసి అర్హులకు మాత్రమే గృహలక్ష్మి ఇండ్లను మంజూరు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రచార కమిటి చైర్మన్ పూజారి సురేందర్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,జిల్లా నాయకులు భగవాన్‌రెడ్డి, మసిరెడ్డి వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, చాద మల్లయ్య,పెద్ది నర్సింహారావు,మహబూబ్‌ఖాన్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,హిదియతుల్లా, మురుకుట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-ములుగు

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రాట్యూటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ టీచర్లకు 10 లక్షలు,ఆయాలకు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు సోమవారం నిరవధిక సమ్మె ప్రారంబించారు. ప్రారంభంకు ముందే సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్‌ను అరెస్ట్ చేశారు. ఆ తరువాత శాంతి యుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్స్‌ను 50మందిని టెంట్ తీసి వేయాలని బెదిరింపులకు గురి చేసి అక్రమంగా అరెస్ట్ చేసి ములుగు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇది ఇలా ఉంటే ఐసీడీఎస్ అధికారులు గోవిందరావుపేట, పస్రా లోని సెక్టార్లలోని నాలుగు అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులగొట్టి మరి సెంటర్ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ జేఏసీగా ఏర్పడి సమ్మె నోటీసు ఐసిడిఎస్ కమిషనర్‌కు సమ్మె నోటీస్ ఇచ్చి 15 రోజుల తర్వాత చట్ట ప్రకారం నిరవధిక సమ్మెలోకి వెళ్లిన అంగన్వాడీ టీచర్స్ పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ సమ్మె చేయవద్దని బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ ప్రజాస్వామిక చర్యలను వెనక్కి తీసుకొని అంగన్‌వాడీలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ అక్రమ అరెస్టులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు మేధావులు ఖండించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యం కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ లు మోక్ష రాణి, పద్మ రాణి, భాగ్య లక్ష్మి, బాణమ్మ, స్వరూప, అలివేలు, రాధిక తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ సమ్మెకు సోమవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సంఘీభావం తెలిపారు. సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. తమ ప్రభుత్వం రాగానే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ రాణి బాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ, సీఐటీయూ జిల్లాఉపాధ్యక్షులు బందు సాయిలు అంగన్వాడీ జిల్లాప్రధాన కార్యదర్శి జయప్రద, మహాదేవపూర్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పద్మ పాల్గొన్నారు. కాగా సమ్మెలో సొమ్మసిల్లి పడిపోయి ప్రభుత్వ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న అంగన్వాడీ టీచర్ సత్యవాణిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

వెంకటాపురం : అంగన్వాడీ ల కనీస వేతనం అమలు చేయాలని, వారిడిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఏఐటియూసి, సీఐటీయూ యూనియన్ల అద్వర్యం లో సోమవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు మాట్లాడుతూ.. అగన్వాడీటీచర్ల కు నెలకు కనీసవేతనం రూ.26 చెల్లింపు చేయాలని కోరారు. అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలన్నారు. రిటైర్మెంట్ బెన్ఫిట్స్. టీచర్లకు రూ.10లక్షలు,ఆయాలకు 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లు నెరవేర్చే దా క ఏఐటీయూసీ ,సీఐటీయూ అండగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కష్ణ కుమారి, మీనా కుమారి, కే సమ్మక్క. అరుణ ,పార్వతి , ప్రేమపావని, రత్నకుమారి పాల్గొన్నారు.













అక్రమ అరెస్టులను ఖండించాలి

మహదేవపూర్ : అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగాఇచ్చిన సమ్మెలో భాగంగా పలిమెల కాలేశ్వరం పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలను అక్రమ అరెస్టుచేయడాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బంద్ సాయిలు ఖండించారు. అంగన్వాడీ ప్రాజెక్టు జిల్లా అధ్యక్షులు సత్యవాణి పోలీస్ స్టేషన్‌లో సొమ్మసిల్లి పడిపోయింది. వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

నిరవధిక సమ్మె విజయ వంతం చేద్దాం : సీఐటీయూ పిలుపు

ఏటూరునాగారం ఐటీడీఏ : అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ముందు టీచర్లు నిరవధిక సమ్మెకు దిగారు. నిరవధిక సమ్మె ను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్ ప్రారంభించి మాట్లాడారు. అంగన్వాడీల చట్టబద్ధమైన సమ్మెకు ప్రభుత్వం ఆటంకాలు కల్పించడం,అక్రమ అరెస్టులు చేయటం తాడువాయి అంగన్వాడీ సెంటర్ తాళాలు పగలగొట్టి సెంటర్ ఓపెన్ చేయడం లాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడ్డారన్నారు . తాడువాయి పోలీస్ స్టేషన్లో సుమారు 40 మంది అంగన్వాడి టీచర్లు ఆయాలను అక్రమ అరెస్టు చేశారని ఇది సమంజసం కాదన్నారు. పనికి సంబంధం లేని పనులు చెబుతూ ప్రభుత్వం గొడ్డు చాకిరి చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. వారికి పని భారం తగ్గించాలని, అన్ని సర్వేల యాపులు తొలగించి ఒకే యాప్ ఆన్లైన్ సర్వే వుండాలని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే సరోజన, కే సమ్మక్క, రుద్రమదేవి, జమున, సరిత,లలిత, జయలక్ష్మి, వెంకటేశ్వరి, సూరమ్మ, అరుణ,ఇందిర మార నాగలక్ష్మి ,పాటు 80 మంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్స్ పరిష్కరించాలి : కాంగ్రెస పార్టీ

చిట్యాల : అంగన్వాడి ఉద్యోగులు టీచర్స్ ఆయాలు వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మధు వంశీకృష్ణ అన్నారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి తరలివెళ్తారని ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బందిచారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ వారిని పోలీస్ స్టేషన్ లో కలిసి మద్దతు తెలిపి మాట్లాడారు. అధికార పార్టీకి అనుబంధ సంఘం బీఆర్‌టీయూ అంగన్వాడి ఉద్యోగులను అరెస్టు చేయకుండా ఏఐటీయూసీ,సీఐటీయూ కు చెందిన ఉద్యోగులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే వారికి మద్దతుగా ఉండి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక ఎంపీటీసీ దబ్బెట అనిల్ కుమార్ వేణు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ భద్రత కనీస వేతనం 26,000 రిటైర్మెంట్ అయిన వారికి ఐదు లక్షలుఆయనకు మూడు లక్షలురాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడి టీచర్లు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే వారికి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షురాలు సత్యవాణి, ప్రధాన కార్యదర్శి జయప్రద, మహాదేవపూర్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పద్మ ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ, శోభ శ్రీకాళ, తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్ళలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా చివరి సోమవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. మొదట గణపతి, నందీశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగదేవుని పుట్ట వద్ద పాలు పోసి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

చిన్ననాటి స్నేహితునికి చేయూత

నవతెలంగాణ-గణపురం



చిన్ననాటి స్నేహితునికి 1982, 10వ తరగతి విద్యార్థులు చేయుత నందించారు. గణపురం మండల కేంద్రం సమీపంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన, కొత్తపెల్లి రాజేందర్ అనారోగ్యంతో ఉండగా సహచర మిత్రుడు పోరెడ్డి సుధాకర్ రెడ్డి, రూ.10 వేలను అందజేశారు. రాజేందర్ ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పదివేల చొప్పున సుధాకర్ రెడ్డి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి గౌస్ పాషా, అల్లం వేణుగోపాల్, బస్సా శివశంకర్ ప్రభాకర్ రావు, సంపత్ రావు భద్రయ్య బుచ్చిరెడ్డి, బొద్దుల రమేష్, పి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతరాష్ట్ర బ్రిడ్జి వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర బ్రిడ్జి వద్ద సోమవారం జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ తనిఖీ చేశారు. అలాగే అక్కడే ఉండి వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. రాబోయే ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్పోస్టును పరిశీలించి అక్కడ సిబ్బందికి సూచనలు, వెపన్ టాక్టిక్స్ గురించి తెలియజేయడం జరిగింది. మావోయిస్టు నేపథ్యంలో సిబ్బంది తీసుకోవాలసిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. అనంతరం కాళేశ్వరం పోలిస్‌స్టేషన్ ను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సీఐ కిరణ్. ఎస్సై లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

శ్రీధర్‌బాబును కలిసిన హబీబ్‌ఖాన్

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా నియామితులైన మాజీ మంత్రి, ఎఐసిసి కార్యదర్శి మంథని శాసనసభ్యులు శ్రీధర్ బాబుని సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హబీబ్ ఖాన్ కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, సీనియర్ నాయకులు ఇర్షద్, వామన్ రావు, ఏజస్ అహ్మద్ మైనారిటీ అధ్యక్షులు అస్రార్ ఖురైషి, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కలిసిన భారత జాగృతి వికలాంగుల సంఘం నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఈరెల్లి నాగేశ్వరరావును సోమవారం భారత జాగతి వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యల కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో వికలాంగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని దివ్యాంగుల సమస్యలను జిల్లా అధ్యక్షుడు కొయ్యల కుమారస్వామి గౌడ్ డీ డబ్ల్యు ఓ నాగేశ్వర్ రావుకు వివరించగా, సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో భారత జాగతి వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు జిట్టబోయిన ప్రశాంత్, ముదురుకోళ్ల నర్సయ్య, జగన్నాథం సతీష్,గట్టయ్య, పి. రాజేశ్వరరావు, ప్రభాకర్, రాకేష్,రాంచెందర్ ఉన్నారు.



ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పలు పార్టీల దిష్టిబొమ్మలు దగ్ధం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్రంలో 93% ప్రజలు బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉండగా 7 శాతం లేని అగ్రకులాలు బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ టీజేఎస్, వైఎస్ఆర్టిపి, పార్టీలకు నాయకత్వం వహించడమేమిటని బీసీ ఎస్సీ ఎస్టీ, జేఏసీ నాయకులు ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో పలు పార్టీల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.అనంతరం భూపాలపల్లి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు కొత్తూరి రవీందర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో 7శాతం లేని అగ్రకులాల బి ఆర్ ఎస్, కాంగ్రెస్ బిజెపి టీజేఎస్, వైఎస్ఆర్సిపి పార్టీల వైఖరి పూర్తిగా సామాజిక న్యాయ సూత్రానికి, భారత రాజ్యాంగ సమానత్వ భావనకి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు మంద రమేష్, కండే రవి, మంగళపల్లి రాజకుమార్, దొమ్మటి రవీందర్ పుల్ల అశోక్, మోర ప్రవీణ్, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు హరీష్, లక్ష్మణ్, జితేందర్, మహర్షిశ్యామ్ స్వామి జిల్లా, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్లకు మరమ్మత్తులు పనులు చేపట్టాలి

ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ - కాటారం

పరిమితికి మించి అధిక లోడుతో ఇసుక లారీలు తిరగటం వల్ల రోడ్లు తీవ్రంగా ధ్వంసం అయ్యాయని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ నీటితో నిండిన గుంతల వలన వాహనదారులు ప్రమాదానికి గురై అవకాశం ఉందని ఆర్ అండ్ బి ఈఎంసి అధికారులతో శ్రీధర్ బాబు మాట్లాడి రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపించి ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని కోరారు. అధిక లోడుతో వెళ్తున్న లారీలను అదుపు చేసి రోడ్లు ధ్వంసం కాకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వే బిల్ లేకుండా ఇష్టానుసారంగా ఇసుక మాఫియా చేస్తూ రోడ్లమీద హద్దులు దాటి అతివేగంగా వెళ్లడం వలన వాహనదారులు ప్రమాదాన్ని గురవుతున్నారని తెలిపారు. శ్రీధర్ బాబు వెంట మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సమ్మయ్య అయిత లక్ష్మణ్, ముద్దం బాపు యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు...

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ఆర్డీఓ కె సత్యపాల్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో కే సత్యపాల్ రెడ్డి అధికారుల ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డిఓ కే సత్యపాల్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని ఆర్డిఓ కే సత్యపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 36 దరఖాస్తులు రాగా అందులో 16 రెవెన్యూ, 5 పెన్షన్, 06 గహలక్ష్మి, 9 ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రసూన రాణి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, పశుసంవర్ధక శాఖ అధికారి విజయభాస్కర్, డిఐఓ అప్పల నాయుడు, డిఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, డిసియస్ఓ అరవింద్ రెడ్డి, డీఎండీసీఎస్ఓ రాములు, ఏటీడీఓ దేశిరాం, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహాదేవపూర్



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా నియమితులైన మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబును సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పిట్టల చంద్రమౌళి, మండల్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ఉచిత వైద్యారోగ్య శిబిరం

సర్పంచ్ శ్రీపతి బాపు

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ కార్మిక శాఖ కింద నమోదిత కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం కార్మిక శాఖ అధ్వర్యంలో నేడు మహాదేవ పూర్ గ్రామ ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సర్పంచి శ్రీపతి బాపు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని రకలా వైద్య పరిక్షలు పూర్తి ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఆధార్ కార్డ్, లేబర్ రిజిస్ట్రేషన్ కార్డ్ తీసుకొని హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా కో ఆర్డినేటర్ రవితేజ(8008248494), క్యాంప్ కోఆర్డినేటర్ శశిధర్ (9652076728)ను సంప్రదించొచ్చని సూచించారు.

జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నాం...

ఎమ్మెల్యేకు శానిటేషన్ సిబ్బంది మొర

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బంది నాలుగు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని సోమవారం ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం పరిశీలనకు వచ్చిన ఎంఎల్ఏ ఆసుపత్రి చైర్మన్ శ్రీధర్ బాబుకు మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌ను వివరణ అడిగి జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సానిటేషన్ సిబ్బంది సమ్మక్క అర్చన రజిని మహమూద్ తోపాటు జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీపీ రాణి బాయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజాబాబు, నాయకులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మానానికి భూమి పూజ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బోరునర్సాపురం గౌరారం వాగు ఒడ్డు ప్రాంతంలో శ్రీ కనక దుర్గమ్మ నూతన ఆలయ నిర్మానానికి పూజారులు మానుపల్లి వేణు, పల్లపు హరీష్‌లు సోమావారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల కోసం నిర్మిస్తున్న ఈ ఆలయ నిర్మాణం ప్రజల భాగస్వామ్యం లేనిదే పూర్తి కాదని కావున ప్రజలు, భక్తులు తమకు తోచినంతలో ఆర్థిక సాయం చేసి ఆలయ నిర్మాణంలో పాలుపంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, రమణ,శివకేశవ, జవంగుల చంద్రశేఖర్, రావుల శ్రీనివాస్, కోడంరాజు, నాగరాజు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మానవ అక్రమ రవాణాపై అవగాహన

నవతెలంగాణ-చిట్యాల

బాల కార్మిక మానవ అక్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపుల పట్ల ఏ హెచ్‌టియు భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ పులి వెంకట్ ఆదేశానుసారం మండలంలోని నైన్‌పాక గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ హెచ్‌టియు సిబ్బంది మాట్లాడుతూ పిల్లల పై జరుగు లయింగిక దాడుల గురించి బాండెడ్ లేబర్, బాలకార్మిక మానవ అక్రమ రవాణా, గంజాయి నివారణ, మహిళల పై జరుగు దాడుల గురించి అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, ఏహెచ్‌టీయూ సిబ్బంది కానిస్టేబుల్ ప్రవీణ్, శ్రీనాథ్, పాఠశాల హెడ్ మాస్టర్ సురేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ డివిజన్ ఏర్పాటు చేయాలని ధర్నా

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం మహాదేవ డివిజన సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహించారు. 14 రోజుల నుండి డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన విషయం విధితమే. సోమవారం మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాజ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ధర్నాను భగ్నం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సాధన కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, కన్వీనర్ బెల్లంపల్లి సురేష్, కో కన్వీనర్లు, దుర్గయ్య నల్ల బుగ్గ ధర్మయ్య, బాపు వెంకటస్వామి, అన్ని కుల సంఘాల నాయకులు ప్రజాసేన నాయకులు వెంకటస్వామి, అన్ని కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డివిజన్ సాధన కమిటీకి ఎమ్మెల్యే మద్దతు

మహాదేవపూర్ మండల కేంద్రంలో 14 రోజుల నుండి మహాదేవపూర్ డివిజన్ కావాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలుకొనసాగిస్తున్నారు. డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్నరిలే నిరాహార దీక్ష శిబిరాన్ని మంథని ఎమ్మెల్యే డి శ్రీధర్ బాబు సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మహాదేవపుర్ డివిజన్ కావాలని కోరుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



తాసిల్దార్ హామీతో దీక్ష విరమన

మహదేవపూర్ మండలల కేంద్రంలో 14 రోజుల నుండి మహదేవపూర్ రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతూ డివిజన్ కమిటీ అధ్వర్యంలో ప్రతిరోజు వివిధ కుల సంఘాలు, ప్రజాసంఘాలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపడుతున్నారు. రెవెన్యూడివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతున్నారు. తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య దీక్ష శిబిరానికి తరలి వచ్చి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చి నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్షలు విరమింపజేశారు. సాధన కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లునల్ల బుగ్గ ధర్మయ్య, టీ దుర్గయ్య రాజు, మిన్ను బాయ్ ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కొడుకు హిందూ ధర్మాన్ని కించపరిచే విధంగా మాట్లాడినందుకు ఉదయనిది దిష్టి బొమ్మ దహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొని మాటాడారు. ఓటు బ్యాంకు కోసం మాత్రమే బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పనిచేస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణవేణి, మహబూబాద్ పార్లమెంటు కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నగర రమేష్, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కష్ణ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా జోహార్ లాల్ మండల అధ్యక్షులు జక్కుల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు విద్యార్థులకు ముఖ హాజరు !

అన్ని ఏర్పాట్లు పూర్తి
నేటి నుంచి విద్యార్థుల వివరాల నమోదు
పూర్తవగానే 353 స్కూళ్లలో అమలు
జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి ని

నవతెలంగాణ- ములుగు





ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ముఖ హాజరు (ఫేసియల్ అటెండెన్స్) విధానాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. సోమవారం నుంచి ముఖ హాజరు విధానం కోసం వివరాలను నమోదు చేయాలని జిల్లా విద్యా శాఖాధికారి జి పాణిని ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే ముఖ హాజరు విధానం అమల్లోకి రానుందని,ఇందుకోసం విద్యాశాఖ ప్రత్యేక యాప్‌ను రూపొందించిందని తెలిపారు. ఈ విధానంలో విద్యార్థుల హాజరును ఎలా నమోదు చేయాలన్న అంశంపై ఇప్పటికే ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారన్నారు. జిల్లాలోని 353 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విధానం అమల్లోకి తేనున్నారన్నారు. ఆయా పాఠశాలల్లో సుమారు 20577 మంది విద్యార్థులు చదువుతున్నారనీ,ఈ ముఖ హాజరు విధానం అమల్లోకి వస్తే ప్రతీ స్కూల్‌లో విద్యార్థుల హాజరును ఎంఈవో, డీఈవో, కలెక్టర్ వంటి వారే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి అవకాశముంటుందని చెప్పారు. ఎక్కువ రోజుల పాటు పాఠశాలలకు రాని విద్యార్థుల గురించి ఆరా తీయడానికి వీలవుతుందని, అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయొచ్చని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులకు కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలన్న యోచనలో ఉన్నారన్నారు.

హాజరు నమోదు పర్యవేక్షించిన
జిల్లా సెక్టోరియల్ అధికారి అర్షం రాజు

జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ఆదేశానుసారం సెక్టోరియల్ అధికారి అర్శం రాజు వెంకటాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లగుంట, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకటాపూర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నల్లగుంటలను సోమవారం సందర్శించి ఫేషియల్ ఆప్ ద్వారా విద్యార్థుల హాజరు వేసే విధానాన్ని పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు విధిగా ఫేషియల్ ఆప్ ద్వారా మాత్రమే విద్యార్థుల హాజరు నమోదు చేయాలని, ఈ హాజరు మాత్రమే మధ్యాహ్న భోజన బిల్లులు చేయుటకు తీసుకుంటారని తెలిపారు. ప్రయాణ భత్యం, స్కాలర్షిప్, ఎఫ్ఎల్ఎన్ అసెస్మెంట్ కి ఈ హాజరు పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు.

ఘనంగా జాతీయ అటవీ అమరుల దినోత్సవం

నవతెలంగాణ - కాటారం



మండల కేంద్రమైన కాటారం అటవీ రేంజ్ కార్యాలయం వద్ద మహాదేవ పూర్ అటవీశాఖ అధికారి వజ్రారెడ్డి ఆధ్వర్యంలో అమరులైన అటవీ అమరుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అటవీ అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ అటవీ సంపదను రక్షించేందుకు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది అహర్నిశలు కషి చేస్తున్నారని అన్నారు. అమరులైన అటవీ అధికారుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఇది చాలా బాధాకరమని అన్నారు. ప్రకతి వనరులను రక్షించడంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది నిరంతర సేవలందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా అటవీ సంపదను కాపాడటంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నారని తెలిపారు.. అటవీ సంపదను దోచుకునే దొంగలు, అటవీ స్మగ్లర్లు, ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించి వీరమరణం పొందిన అటవీ సిబ్బంది త్యాగాలు వధాపోవన్నారు. వారి ఆశయ సాధనకు సిబ్బంది కషి చేయాలని కోరరు. ఈ కార్యక్రమంలో కాటారం అటివిశాఖ ఇన్చార్జి రేంజ్ అధికారి మధుబాబు, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆగమవుతున్న డయాలసిస్ రోగులు

ప్రారంభోత్సవంలో జాప్యం చేస్తున్న అధికారులు
ఆందోళన వ్యక్తం చేస్తున్న రోగుల బంధువులు

నవతెలంగాణ-మహాదేవపూర్


మండల కేంద్రంలో మూత్రపిండా వ్యాధుల రోగులు సమయానికి డయాలసిస్ అందక ఆగమౌతున్నారు. డయాలసిస్ రోగులు కోసం ఏర్పాటైన డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమౌతుంది. రెండు నెలల క్రితం జారీ అయిన ఉత్తర్వులతో నాయకులు తామంటే తాము మంజూరు చేయించామని గొప్పలు చెప్పుకున్నారు. ఎలాగైతేనేమి డయాలసిస్ కేంద్రంలో పరికరాలు సమకూర్చి నెలరోజుల ముందే ప్రారంభోత్సవానికి సిద్ధం చేశారు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడానికి సోమవారం తేదీ ఖరారు చేశారు. ప్రారంభోత్సవానికి మంథని ఎమ్మెల్యే ఆసుపత్రి చైర్మన్ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కలిసి డయాలసిస్ కేంద్రం ప్రారం భోత్సవం చేస్తారని స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ఈ మేరకు విషయం తెలుసు కున్న రోగులు ఆనందం వ్యక్తం చేస్తూ డయాలసిస్ చేసుకోవడానికి సిద్ధమవుతున్న క్రమంలో ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా పడిందని తెలిసి ఆందోళన చెందారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కార్యక్రమం ముందే ఖరారవడంతో మహ దేవపూర్ కు చేరుకున్న ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని మూత్రపిండ వ్యాధి రోగుల సౌకర్యార్థం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామని ఇందులో భాగంగా కమిషనర్, డిసిహెచ్‌లతో మాట్లాడి పరికరాలు సమకూర్చి రోగులకు సేవలందించే విధంగా వెంటనే ప్రారం భించాలని కోరామని అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నవద్దని అను కుంటె అభ్యంతరం లేదని, అత్యవసర రోగులకు అందించే ఇలాంటి కార్యక్రమాన్ని ఆసుపత్రి చైర్మన్ గా ప్రారంభిస్తున్నానని అన్నారు. కానీ జరగాల్సిన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కాకుండా మంత్రి వస్తున్నారని వాయిదా వేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలనుకున్నా ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే ప్రారంభోత్సవం జరిపి ప్రజలకు సౌకర్యవంతంగా వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ, ఎంపీపీ రాణిబాయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజ బాపు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ తో పాటు ఎంపీటీసీలు ఆకుతోట సుధాకర్, మంచినీళ్ల దుర్గయ్య, మండలంలోని సర్పంచులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులుగా కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఐఎన్టీయూసీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి నూతనంగా నియమించబడ్డారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నియామక పత్రాన్ని శ్రీనివాసరెడ్డికి అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దనసరి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కొరకు కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని అన్నారు. నూతనంగా ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు. అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, వారి ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాటాలు చేపట్టి పార్టీ పటిష్టతకు పాటుపడాలని సూచించారు.

ఐఎన్‌టియుసి అభివృద్ధికి కృషి



: కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి

తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన ఐఎన్‌టియుసి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ట్రేడ్ యూనియన్ నూతన అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. గతంలో బిల్ట్ ఫ్యాక్టరీలో యూనియన్ లీడర్‌గా పనిచేసిన అనుభవంతో కార్యకర్తలకు అందరికి అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ములుగు జిల్లా కార్మిక సంఘ అధ్యక్షులుగా నియమించాడనికి కృషి చేసిన ఎమ్మెల్యే దనసరి సీతక్క, పదవిని ఇచ్చిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌కు, అన్ని అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, జిల్లా , మండల నాయకులు, ప్రజా ప్రతినిధులకు, గ్రామ నాయకులకు, కార్యకర్తలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సారయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, జిల్లా నాయకులు కనతల నాగేందర్ రావు, మండల ఉపాధ్యక్షులు తేళ్ళ హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణ, ఎంపీటీసీలు గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గోపిదాసు ఏడుకొండలు, ధారవత్ పూర్ణ - గాంగు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు సత్కారం.......

నవతెలంగాణ-మహదేవపూర్



కాళేశ్వర ముక్తశ్వర స్వామి వారి దేవస్థానం శ్రీ శుభానంద అమ్మవారి నూతన ధ్వజస్తంభ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమానికి రావాలని కాటారం మండలం ధనవాడ లోని ఎమ్మెల్యే సోమవారం ఇంటికి వెళ్ళి ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యేదు శ్రీధర్ బాబుకు సోమవారం ఆలయ అధికారులు ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం శ్రీధర్‌బాబును కాళేశ్వరం దేవస్థాన కార్యనిర్వహణ అధికారి మహేష్,ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు.

అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని వీక్షించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని మండలంలోని పస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సీతక్క వీక్షించారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించి హక్కులను కాపాడారని అన్నారు. నాటకాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగు పైడి, మడిపల్లి శ్యామ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్ ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు చింత క్రాంతి, తదితర నాయకులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుడు ఈర్ల జంపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి జంపయ్య కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ జంపయ్య మతి బాధాకరమని ఆఅన్నరు. జంపయ్య కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు, ఎంపీపీ సూది శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు సురపనేని సాయిబాబు, ఎంపీటీసీ ఆలూరు శ్రీనివాసరావు, కొఆప్షన్ సభ్యులు బాబర్, ఉప సర్పంచ్ అల్లంనేని హనుమంతరావు, పార్టీ నాయకులు బొల్లం శివ, తుమ్మల శివ, మునిగల వెంకన్న, ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల పరామర్శ

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దపెల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు అందే భాస్కర్ చారి తండ్రి అందె నారాయణ ఇటీవల మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి మాదాడి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. పార్టీ పెద్దపెల్లి జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మేండే రాజయ్య, మహదేవపూర్ మండల అధ్యక్షులు విరమల్ల రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

చికిత్స పొందుతూ ఓ యువకుడు మతి చెందినట్లుగా కొయ్యుర్ పోలీసులు తెలిపారు. కొయ్యుర్ ఏఎస్ఐ కుమారస్వామి తెలిసిన పూర్తి వివరాల ప్రకారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన రాంప్రసాద్ (24) ఆగస్టు 21న గడ్డిమందు తాగడని దీంతో కుటుంబ సభ్యులు భూపాలపల్లి ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం ఈ నెల 2న హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు.తిరిగి అతన్ని ఈ నెల 4న భూపాలపల్లి ప్రధాన్ ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స చేయిస్తున్నారు.ఈ క్రమంలో మతిచెందినట్లుగా ఏఎస్సై తెలిపారు. మృతుడు బావ రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తునట్లు వెల్లడించారు.

గండిపడ్డ చెరువుకు మరమ్మత్తులు చేపట్టాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఓదెలు

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల భారీ వర్షాల కారణంగా చెరువు తెగిపోయి నెల రోజులు కావస్తున్న పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని గండిపడ్డ చెరువులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నేలల్లో ఓదెలు డిమాండ్ చేశారు. సోమవారం నవాబుపేట గ్రామంలో గండిపడిన వంకస ముద్రం చెరువును పరిశీలించి ఆయన మాట్లాడారు. మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువులకు గండ్లు పడ్డాయని, రోడ్లు ధ్వంసం అయ్యాయని, రాకపోకలు నిలిచిపోయాయని అన్నారు. దీంతో ప్రయాణికులు రైతులు, వాహనదారులు రోడ్లపై నుండి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అయినా అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వర్షాలు పడి నెల రోజులు కావస్తున్నా మరమ్మత్తులు చేపట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. చెరువుల్లో నీరు లేకపోవడంతో వరి పంటకు సాగు నోచుకోక రైతన్నల ఆందోళన చెందుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నవాబ్ పేట, వెంకట్రావుపల్లి సి గ్రామాలలోని చెరువులు వరద తాకిడికి తెగిపోయాయని అన్నారు. దీంతో చెరువు ఆయకట్టు వరి పంటను సాగు చేసే రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే ఆర్అండ్‌బీ అధికారులు పాలకులు పట్టించుకుని రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నేరెళ్ల రవి, ప్రశాంత్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కళాక్షేత్రం పనులు త్వరగా పూర్తి చేయాలి: చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ



ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రం పనులను వెంటనే పూర్తి చేయాలని కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్ తో కలిసి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ మరియు మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కాళోజీ కళాక్షేత్రం కలియ తిరుగుతూ పనులను పరిశీలించారు. కాళోజీ కళాక్షేత్రంలో అభివృద్ధి పనులు ఎలా సాగుతున్నాయి అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. వీలైనంత త్వరగా పనులన్నీ పూర్తి అయితే కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, మునిసిపల్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం: ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. 19వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు క్యాతం రంజిత్ నూతన గృహప్రవేశానికి సోమవారం తూర్పు ఎమ్మెల్యే నరేందర్ ముఖ్యఅతిగా హాజరై రంజిత్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో 19, 20వ డివిజన్ కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, గుండేటి నరేంద్ర కుమార్ ఆర్టిఏ మెంబర్ గోరంటాల మనోహర్ డివిజన్ అధ్యక్షుడు ఈటెల ఉమా మహేందర్ నాయకులు వేముల నాగరాజు, చిలువేరు పవన్, మర్రి చందు, యుగేందర్, వంగర రవి, క్యాతం రాజు పాల్గొన్నారు.

త్రో బాల్ రాష్ట్రస్థాయి క్రీడలలో రాణించిన శాయంపేట మహిళ టీం

తృతీయ స్థానం కైవసం

నవతెలంగాణ-శాయంపేట



హైదరాబాదులోని నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో జరిగిన త్రో బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో శాయంపేట మహిళా టీం క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తతీయ స్థానంలో నిలిచారు. ఇషా ఫౌండేషన్ గ్రామోత్సవాలు ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన 21 ఏళ్లకు పైబడిన క్రీడాకారులకు ధర్మసాగర్ లో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా త్రో బాల్ జిల్లా క్రీడలలో శాయంపేట గ్రామానికి చెందిన టీం సభ్యులు ప్రథమ స్థానంలో నిలిచి, నాచారంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తుత్తూర్ల శ్వేత, బండారి మహాలక్ష్మి, రాధారపు చరణ్య శరణ్య, బాసాని లావణ్య, ధనలక్ష్మి, ఉప్పునూతల చైతన్య, కవిత లు అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయిలో తతీయ స్థానంలో గెలుపొందారు. టీం కోచ్ కరిత, టీం సభ్యులు చాంపియన్ షీల్డ్ తో పాటు, మెమొంటో, 3000 నగదు పురస్కారాన్ని అందుకున్నారు. శాయంపేట గ్రామ పేరును రాష్ట్రస్థాయిలో నిలిపిన త్రోబాల్ క్రీడాకారులను స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ అభినందించారు.

ఇంటర్ లో అడ్మిషన్ల కు దరఖాస్తులు

నవతెలంగాణ-వేలేరు

హన్మకొండ జిల్లా తెలంగాణ గురుకుల కళాశాల వేలేరు లో ఎంపిసి, బీపీసీ గ్రూపు లో అడ్మిషన్ల కోసం ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ లతో కళాశాల కు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ అజయ్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. వివిధ కాటగిరీలలో పరిమిత సీట్లు మాత్రమే ఉన్నాయన్నారు. ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలలో చదివే విద్యార్థులకు ట్రాన్స్ ఫర్ చేసుకునే అవకాశం ఉందన్నారు. మిగతా వివరాలకు 9866559709 నెంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్‌పి.వి.రంగారావు గురుకుల పాఠశాల, కళాశాల(బాలికలు)యందు ఇంటర్ మొదటి సంవత్సరం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ. సురేఖ తెలిపారు. 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు రాతపరీక్ష ద్వారా ఇంటర్ ప్రవేశం ఉంటుందని ఆమె తెలిపారు. ఈనెల 14న వంగరలోని తమ కళాశాలలో ఎంపీసీ -1, బైపీసీ -1 గ్రూపుల ప్రవేశం కొరకు పరీక్ష నిర్వహిస్తామని ఆమె వివరించారు. ఎంపీసీలో లో వివిధ కాటగిరీల కింద 8 ఖాళీలుబైపీసీ లో 22 ఖాళీలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థినులు రాతపరీక్షకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ సురేఖ కోరారు.

గృహలక్ష్మి లబ్దిదారులకు రూ.ఐదు లక్షల మంజూరు చేయాలి

మాజీ ఎమ్మెల్యే మెలుగూరి భిక్షపతి

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గహలక్ష్మి పథకం లబ్దిదారులకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే ,బీజేపీ పార్టీ నాయకులు మెలుగూరి భిక్షపతి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మార్త భిక్షపతి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మెలుగురు భిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో అర్హులైన నిరుపేదలకే గహలక్ష్మి పథకం అమలు పరచాలని, దళిత బంధు ,బీసీ బంధు ఇవ్వాలన్నారు. అర్హులైన నిరుపేదలకే కాకుండా పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆర్పీ జయంతి లాల్, దుబాసి తిరుపతి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థిని గెలిపించుకుందాం

పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

నవతెలంగాణ-ఆత్మకూర్



పార్టీలకతీతంగా పరకాల నియోజకవర్గం లోని బీసీలందరూ ఐక్యంగా ఉండి బీసీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి పిలుపునిచ్చారు. సోమవారం హన్మకొండ జిల్లా వజ్ర గార్డెన్ లో కాపు రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన మున్నూరు కాపు ఉమ్మడి ఆత్మకూర్ మండల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ బీసీ ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి బీసీలను అనిచివేస్తున్నారని అన్నారు. బీసీలు అందరూ ఐక్యంగా ఉండి పరకాలలో బీసీ అభ్యర్థిని గెలిపించుకొని బీసీల సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు డా.కాళీ ప్రసాద్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులందరూ విద్య,ఉద్యోగం, వ్యాపారం,రాజకీయ రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యతోటే మున్నూరు కాపు జాతి పురోగతి సాధిస్తుందన్నారు.నేను ఈరోజు డాక్టర్ గా రాణించడంతో పాటు ఐఎఎస్ అధ్యక్షునిగా ఉన్నత స్థాయిలో ఉన్నానంటే అది కేవలం విద్య తోనే సాధ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో కటకం పెంటయ్య తోట తిరుపతయ్య,పిట్ట వీరస్వామి, మేడిపల్లి శోభన్,నాడెం శాంత కుమార్,పెండ్యాల సంపత్ కుమార్, సుంకర వేణుగోపాల్,కోడల రామ్మూర్తి,బోరిగం స్వామి,డాక్టర్. పగడాల.కాళీ ప్రసాద్ రావు,డా. సిరంగి సంతోష్ కుమార్,గోదాసి చిన్న,స్వర్ణలత,సులోచన,పెరిక ఉమ,పూజారి సత్యనారాయణ, గుల్లపల్లి వెంకటేశ్వర్లు,వాసం సురేష్,మాడిశెట్టి రవి,అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్లను కొనుగోలు చేసే సంస్కతి కేసీఆర్ ది

బిజెపి రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే ఈటల రాజేందర్

నవతెలంగాణ-వర్ధన్నపేట



తెలంగాణ రాష్ట్రంలో ఓట్లను గంపగుత్తగా కొనే సంస్కతి కేసీఆర్ మొదలు పెట్టాడని బిజెపి రాష్ట్ర నాయకులు హుజరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం వర్ధన్నపేట మండలం ఇల్లందలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అధ్యక్షతన నియోజకవర్గ పోలింగ్ బూత్ మేజాను నిర్వహించారు .దీనికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ శాసనసభ్యులు బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షులు ఈటల రాజేందర్, జితేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో చందాలు వేసుకుని మీటింగ్ లు పెట్టిన కేసీఆర్ కి వెయ్యి కోట్ల పార్టీ ఫండ్ ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలోనే కేసీఆర్ కు దళితులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు గుర్తుకొస్తారని సీఎం కేసీఆర్ తీరుపై మండిపడ్డారు.గులాబి లీడర్లకు కార్యకర్తలకు కాకుండా నిరుపేద దళితులకు దళిత బంధు ఇచ్చే దమ్ము కేసీఆర్ కు ఉందా అని సవాల్ విసిరారు.తెలంగాణ రాష్ట్రం మొత్తం దళిత బంధు ఇవ్వాలంటే కేసిఆర్ మనువడి తరం రావాలి అన్నారు.సంక్షేమ పథకాలు పేరుతో రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచుతున్నాడు అని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని ఈటల రాజేందర్ జోష్యం చెప్పారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భార్యాభర్తలిద్దరికీ పింఛన్లు అందిస్తామని అన్నారు.బిఆర్ఎస్ ప్రజల పార్టీ కాదని కుటుంబ పార్టీ అన్నారు. హుజరాబాద్ లో నన్ను ఓడగొట్టాలని కేసిఆర్ కుట్ర పన్నితే అక్కడి ప్రజలు నన్ను ఆశీర్వదించి కేసిఆర్ కు కర్ర కాల్చి వాత పెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వీనర్ అరవిందరావు, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, మారుతినేని ధర్మారావు, గుండె విజయరామారావు, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, చిట్టూరి అశోక్, నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి,బన్న ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల ముందస్తు అరెస్ట్ అప్రజాస్వామికం

నవతెలంగాణ-పర్వతగిరి



అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వరంగల్ జిల్లా సిఐటియు ఏఐటీసీ ఆధ్వర్యంలో సోమవారం 11 న రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలపై సమ్మె చేస్తున్న తరుణంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో అంగన్వాడి ఉద్యోగులను ముందస్తు గా సమ్మెను విచ్చిన్నం చేయడం కోసం పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టును సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి తీవ్రంగా ఖండిస్తూ అప్రకాస్వామికమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కోసం కలెక్టర్లకు పై అధికారులకు పోలీస్ స్టేషన్లో సమ్మెకు వెళ్తున్నామని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అయినా అవేం పట్టించుకోకుండా వారిని అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు వారు పెట్టినటువంటి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల సిఐటియూ వారికి మద్దతుగా దశలవారీగా ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో రుక్మిణి లక్ష్మీ లలిత భవాని రేణుక కవిత అరుణ సరోజన రాజేశ్వరి వజ్రమ్మ ఉప్పలమ్మ భాగ్యలక్ష్మి తదితరులు అరెస్ట్ అయిన వారిలో పర్వతగిరి మండల పోలీస్ స్టేషన్లో ఉన్నారు ఉన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలి

నవతెలంగాణ-పర్వతగిరి

అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అంగన్వాడీ వర్కర్లు సోమవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. వరంగల్ జిల్లా పర్వతగిరి తహసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి కార్యకర్తలు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26000 ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంది ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రుక్మిణి, భవాని, లక్ష్మి, లత, అరుణ, మంజుల తదితరులు పాల్గొన్నారు

ఆశా వర్కర్ల అరెస్టును

తీవ్రంగా ఖండించాలి

నవతెలంగాణ-కాజీపేట

సమస్యల సాధన కొరకు సోమవారం హైదరాబాద్ హెల్త్ డైరెక్టర్ ఆఫీస్కు వెళుతున్న కాజీపేట సోమిడి ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశా వర్కర్లను వారి ఇండ్ల మీద దాడి చేసి మహిళలు అని కూడా చూడకుండా అక్రమంగా అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వము పిరికిపంద చర్య అని సిపిఎం కాజీపేట మండల నాయకులు ఒరుగంటి సాంబయ్య విమర్శించారు.పోలీస్ స్టేషన్లో ఆశా వర్కర్లను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ సంఘీభావం తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గడ్డం అశోక్, జంపాల రమేష్, రాజయ్య, కట్టయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డ్‌కు సన్మానం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నయం నగర్ లోని, గోపాలన్ గ్రాండే అపార్ట్మెంట్లో సెక్యూరిటీ గార్డ్, శ్రీనివాస్ మంగళవారం ఉదయం దొంగలను, అపార్ట్మెంట్ లోకి చొరబడకుండా చాకచక్యంగా వ్యవహరించి, నిలవరించినందుకుగాను, కమిటీ వారు, వారిని శాల్వాతో సత్కరించి, నగదు, ప్రోత్సాహకం ఇచ్చి అభినందించారు.

విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట నందుగల ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాల నందు యూత్ ఫర్ సేవా సంఘం ఆధ్వర్యంలో సింగిల్ పేరెంట్ ఉన్న 20 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగులతో పాటుగా పెన్నులను సోమవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు కావలసిన వసతులను కల్పిస్తామని, యూత్ ఫర్ సేవా సంఘం ఎన్.ఎం.ఎం.ఎస్ కు అప్లై చేసుకుంటే కావాల్సిన శిక్షణ అందిస్తామని, ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మల్లికార్జున్, కార్తీక్, నీరజ్, అవినాష్, మహేష్, పాఠశాల అధ్యాపకులు మామిడాల రాజేంద్ర ఉపాధ్యాయులు పద్మావతి, నరసింహారావు, శైలజ, వీరస్వామి, నరసయ్య, శ్రీలత, ప్రవీణ, జ్యోతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ శివాలయంలో

ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీకాశీ విశ్వేశ్వర ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా 63 కేజీల చక్కెరతో శివునికి పంచదార అభిషేకం చేశారు. పూజా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి, భాషబోయిన పోషాలు, పంచాక్షర్య, శ్రీనివాస్, వెంకన్న, రవీంద్ర చారి, సౌజన్య, వేముల నాగరాజు, వేముల రమాదేవి, కూరపాటి రోజా, కూరాకుల రాజు, సంతోష్, ప్రభాకర్, శ్రీనివాస్, పున్నం పాల్గొన్నారు.

ఓటర్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన వెంటనే పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఓటరు జాబితా సవరణ లో భాగంగా వచ్చే దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ , ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ... రెండవ ఓటరు జాబితా సవరణ లో భాగంగా వచ్చే దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత వారం రోజులుగా 7 లక్షల 61 వేల నూతన దరఖాస్తులు వస్తే కేవలం 4 లక్షల 25 వేలు మాత్రమే పరిష్కరించామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ దరఖాస్తులు 20 లక్షలకు పైగా చేరుకుంటున్నాయని అన్నారు. వీటి పై ఎన్నికల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ లో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అన్నారు. ప్రతి జిల్లాలో జనాభా ఓటరు నిష్పత్తి రూపొందించే సమయంలో 2023 సంవత్సరానికి ఉన్న జనాభా అంచనా ను తీసుకోవాలని అన్నారు. జిల్లాలో అధికంగా, అత్యల్పంగా ఓటరు నమోదు జరిగిన పోలింగ్ కేంద్రాలను రివ్యూ చేయాలని, పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్లలో లింగ నిష్పత్తి పరిశీలించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. దివ్యాంగుల ఓటరు వివరాలు మ్యాపింగ్ చేయాలని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన థర్డ్ జెండర్ లు, సెక్స్ వర్కర్లు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు, వృత్తి నైపుణ్య కళాశాలలో అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కల్గి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన ఓటర్లు, ముద్రించిన ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ పై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని, ఆగస్టు 31 వరకు మంజూరు చేసిన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందించేందుకు త్వరగా ముద్రణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిర్వహించే స్వీప్ ఆక్టివిటీస్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యా సంస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేసేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నించాలని అన్నారు. గత నవంబర్ నుంచి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాల మినిట్స్ కాపీలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థలో ప్రత్యేక ఎలక్టోరల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఓటరు ప్రాముఖ్యత పై విస్తృత ప్రచారం కల్పించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా, ఓటరు కార్డు పంపిణీ, ఈవీఎం వివిప్యాట్ యంత్రాల లభ్యత, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి అనేక అంశాల పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఆర్.డి. ఓ . రమాదేవి, సంభందిత అధికారులు పాల్గొన్నారు

పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



రాబోయే ఎన్నికలను జిల్లాలో పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి, జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పిఓ అంకిత్ తో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, రెండవ ఓటరు జాబితా సవరణ పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు, పోలింగ్ స్టేషన్ లొకేషన్స్, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రెండవ ఓటరు జాబితా సవరణలో భాగంగా వచ్చే దరఖాస్తులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆఫ్ లైన్ దరఖాస్తులను ఆన్ లైన్ చేసి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు పంపి క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పెండింగ్ ఉన్న దరఖాస్తుల ను ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా పరిశీలించాలని, ఎక్కువ పెండింగ్ ఉన్న పోలింగ్ కేంద్రాలపై ఈఆర్ఓచే ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దివ్యాంగుల పెన్షన్, వివిధ పథకాల లబ్దిదారుల వివరాల ఆధారంగా దివ్యాంగుల వివరాలు సేకరించి, అందులో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, దివ్యాంగుల ఓటరు వివరాలు మ్యాపింగ్ చేయాలని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన, థర్డ్ జెండర్ లు, సెక్స్ వర్కర్లు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఆగస్టు 31 వరకు మంజూరు చేసిన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందించేందుకు త్వరగా ముద్రణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ ఆక్టివిటీస్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యా సంస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేసేందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలను నిర్వహించి ఓటు ప్రాముఖ్యతపై వివరించాలని కలెక్టర్ అన్నారు. ఆర్డీఓ కే సత్య పాల్ రెడ్డి, డిడబ్లుఓ ప్రేమలత, డి పి ఆర్ ఓ రఫిక్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎలక్షన్ సెల్ సూపర్ ఇండెంట్ సమ్మయ్య, డిటి లు విజయ్ కుమార్, అనీస్ ఫాతిమా, ఈడిఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నీ గణేష్ మండలాల వారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణ పై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ్ కమిటీ సభ్యులు సమన్వయ సమావేశాలు నిర్వహించు కోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహణ చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవస రమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జ నం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిపై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా అవసరమైన మేర క్రేన్లు అందుబాటులో పెట్టుకోవాలని, జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని అన్నారు. గణేష్ నిమజ్జనానికి మంచినీరు , విద్యుత్ , పారిశుధ్యం , మెడికల్, లైటింగ్ వంటి సౌకర్యాలు వుండేలా చూడాలని అన్నారు. గణేష్ నవరాత్రులు ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్ని మాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వినాయక నిమజ్జనం కొరకు వాహనాలకు ఇబ్బందులు కల్గకుండా రోడ్లపై ఉన్న గుంతలను పుడ్చాలని, వినాయక నిమజ్జనం సమయంలో సీరియల్ నెంబర్గా రూట్ మ్యాప్ కేటాయించాలని, నిమజ్జన ప్రదేశాలలో గతంలో కంటే అధిక సంఖ్యలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి తెలిపారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, ప్రతి నిమజ్జన స్థలం వద్ద అద నపు ట్రాన్స్ ఫారంలు, పవర్ జెనరేటర్లను ముందు జాగ్రత్త కింద అందుబాటులో ఉంచాలని, వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య శిభిరాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని అదనపు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది సంబంధిత శాఖల తదితరులు పాల్గొన్నారు.

నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలుపించుకుందాం...

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు(లక్ష్మణ్‌బాబు)

నవతెలంగాణ-ఏటూరునాగారం



ములుగు జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఎమ్మెల్యేగా గెలిపించే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేస్తామని, కేసీఆర్ పథకాలే తమకు శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు (లక్ష్మణ్‌బాబు) అన్నారు. ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు తన సొంత గ్రామమైన ఏటూరు నాగారం రావడంతో సోమవారం మండలంలోని చిన్నబోయినపల్లి నుంచి ఏటూరునాగారం ఓడవాడ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీనివాస ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌ప ప్రభుత్వం ఇప్పటికే ప్రజల్లో ఇమిడిపోయి ఉందని, బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా అసెంబ్లీ పంపిం చేందుకు తనకు బాధ్యతనుఅప్పగించారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలే తమకు శ్రీరామ రక్షణ ఇస్తాయని, అన్ని వర్గాల ప్రజలను, కార్యకర్తలను, నాయకులు కంటికి రెప్పాల కాపాడుకుంటానని ఆయన అన్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తా అన్నారు. అనంతరం తొలి ఉద్యమ కారుడు, మాజీ ఎంపీటీసీ వంగల విద్యాసాగర్ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం లక్ష్మణ్‌బాబు అందజేశారు. అలాగే ఉద్యమకారులం దరికి కూడా ఆర్థికంగా ఆదుకుంటామన్నారు.

నన్ను అశీర్వదించండి

అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యే మా బడే కుటుంబం నుంచి వచ్చిన ఆడబిడ్డను, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని బడే నాగజ్యోతి ప్రజలను మీడి యా ద్వారా కోరారు. ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తా అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసుకొని తనను అసెంబ్లీకి పంపిం చాలని వేడుకున్నారు. ఏదేళ్లుగా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములైన తనపై ప్రజలకు నమ్మకం ఉందన్నారు. అనంతరం కొత్తగా ఎన్నికైన లక్ష్మణ్‌బాబుకు, బడే నాగ జ్యోతికి పార్టీ నాయకులు మండల పార్టీ గడదాసు సునీల్ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యూరాలు వలియాబీ, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, ఎంపీటీసీలు కోట నర్సింహులు, జాడి లక్ష్మినారాయణ, నాయకులు బాదం ప్రవీణ్, ప్రదీప్‌రావు, ప్రవీణ్‌రావు, భాస్కర్, మల్లారెడ్డి, వలిబాబా, ఖాజా, సర్వర్, కూనూరు మహేష్, అజ్మత్‌ఖాన్, రాజు, తాడూరి రఘు, ఎజాజ్, ఖలీల్, కిరణ్, సప్పిడి రాంనర్సయ్య, పద్మ, సలీం, తాహేర్, కాళ్ల రామకృష్ణ, కందగట్ల శ్రీను, పెండ్యాల ప్రభాకర్ పాల్గొన్నారు.

